
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

5



తిరుపతి

జిల్లా వార్తలు

ఆదివారం 15 డిసెంబరు 2024



ఒకవైపు మంచుతెరలు.. మరొకవైపు చిరుజల్లులు.. అడుగడుగునా అందమైన దృశ్యాలతో తిరుమల కొండలు కనువిందుగా మారాయి. ఎండ పైకెక్కినా సూర్యుడు వెలవెలపోతూ తిరుపతి నగరంలోనూ, తిరుమల కొండమీదా మసకకాంతిలో జనజీవనం సాగుతోంది.

8లో

అమాయకత్వం, మంచితనం కలగలిసిన గిరిజనం వారు. ఆహార సేకరణ, చేపల వేట వారి ప్రధాన వృత్తి. ప్రకృతికి దగ్గరగా జీవిస్తూ.. చదువులకూ, ఉద్యోగాలకూ దూరంగా ఉండిపోయిన వారిలోనూ ఇప్పుడు మార్పు వస్తోంది. అందుకు సాక్ష్యమే కోట మండలంలోని సిద్ధవరం ఎస్టీ కాలనీ..



సాగునీటి సంఘాల ఎన్నికలు ఏకపక్షం



చించివేసిన నామినేషన్ పత్రాలు

- 610కి గాను 603 ఏకగ్రీవం
- 7 సంఘాలకు అర్ధరాత్రి వరకు కొనసాగిన ప్రక్రియ
- నీర్పాకోటలో ప్రత్యర్థి నామినేషన్ చించివేత.. ముగ్గురిపై కేసు
- దొరవారిసత్రంలో ఓట్లు లెక్కించకనే వెళ్లిపోయిన ఎన్నికల అధికారి
- పలుచోట్ల వాగ్వాదాలు



గొట్టికాడులో అధికారులను నిలదీస్తున్న రైతులు

తిరుపతి, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో శనివారం సాగునీటి సంఘాలకు నిర్వహించిన ఎన్నికలు చాలావరకూ ఏకపక్షంగా జరిగాయి. మొత్తం 610 సాగునీటి సంఘాల పరిధిలో 3,690 ప్రాదేశిక నియోజకవర్గాలు ఉన్నాయి. 610 సంఘాలకుగానూ రాత్రి 10 గంటల సమయానికి 603 ఏకగ్రీవమైనట్లు అధికారులు ప్రకటించారు. మిగిలిన ఏడు సంఘాల ఎన్నికలు అర్ధరాత్రి వరకు కొనసాగాయి. ఒంటిగంట తర్వాత ఫలితాలు వెలువడే అవకాశముంది. ఇందులో దొరవారిసత్రానికి చెందిన మూడు, తొట్టంబేడు ఒకటి, ఏర్పేడు ఒకటి, కోట ఒకటి, సూళ్లూరుపేట ఒక సంఘాలు ఉన్నాయి. కాగా వైసీపీ సాగునీటి సంఘాల ఎన్నికలను బహిష్కరించడంతో ఒకటి రెండు చోట్ల తప్ప ఆ పార్టీ సానుభూతిపరులు దాదాపుగా ఎక్కడా పోటీ చేయలేదు.

నీర్పాకోటలో ప్రత్యర్థి నామినేషన్ చింపివేత... ముగ్గురిపై కేసు

బీఎన్ కండ్రిగ మండలం నీర్పాకోట సాగునీటి సంఘ ఎన్నికలు బీఎన్ కండ్రిగ జడ్పీ హైస్కూలులో జరిగాయి. సత్యనారాయణ, దిలీప్ అనే వ్యక్తులు ఇద్దరూ నామినేషన్లు వేశారు. ఏకగ్రీవం చేయడానికి కొందరు నామినేషన్ ఉపసంహరించుకోవాల్సిందిగా దిలీప్‌తో చర్చలు జరపుతుండగా దిలీప్ సహచరులైన బాబు, ముని సుబ్బయ్యలతో కలసి ఎన్నికల అధికారి వద్ద వున్న సత్యనారాయణకు చెందిన నామినేషన్ పత్రాలను తీసుకుని చింపివేశారు. సత్యనారాయణ ఫిర్యాదుతో పోలీసులు దిలీప్, బాబు, మునిసుబ్బయ్యలను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. వారిపై కేసు నమోదు చేశారు. ఇక్కడ ఎన్నికలు వాయిదా పడ్డాయి.

కల్లూరులో ఓట్లు లెక్కించకుండానే వెళ్లిపోయిన ఎన్నికల అధికారి

దొరవారిసత్రం మండలం కల్లూరు గ్రామానికి చెందిన కల్లూరు కండ్రిగ చెరువు సాగునీటి సంఘ ఎన్నికల్లో అదే గ్రామానికి చెందిన ఇద్దరు మాజీ ఎంపీపీలు పిల్లి చెంగయ్య, ఇట్టగుంట రత్నయ్య పోటీ పడ్డారు. వీరిద్దరూ గత ఎన్నికల ముందు వైసీపీ నుంచీ టీడీపీలో చేరారు. అయితే వీరిలో ఒకరికి నియోజకవర్గ ముఖ్యనేత మద్దతు ఉంది. పోలింగ్ జరిగి 158 మంది ఓట్లు వేశారు. అయితే ఎన్నికల అధికారి ఓట్ల లెక్కించకుండా, ఎన్నికల ఫలితాలు ప్రకటించకుండానే పెట్టే బేడా సర్దుకుని వెళ్లిపోయారు.ఇదే మండలం తల్లంపాడు జడ్పీ హై స్కూలులో మేలుపాక ఆయకట్టు సంఘ ఎన్నికల్లో టీడీపీ, వైసీపీ వర్గీయులు పోటీపడ్డారు. టీడీపీ ఏకగ్రీవానికి, వైసీపీ పోలింగ్‌కు పట్టుబట్టాయి. ఇలాంటి కారణాలతో కల్లూరు కండ్రిగ, పూలతోట, మేలుపాక చెరువుల ఎన్నికలు వాయిదా పడ్డాయి.

పోటీకి వచ్చి వెనుదిరిగిన వైసీపీ మద్దతుదారులు

తడ మండలం కారూరులో రెండు సాగునీటి సంఘాలకు ఎన్నికలు జరిగాయి. వీటిలో పోటీ చేసేందుకు సన్నద్ధమైన వైసీపీ మద్దతుదారులు ఉదయం 7 గంటలకే పోలింగ్ కేంద్రం వద్దకు చేరుకున్నారు. తీరా వచ్చాక తమ పార్టీ సాగునీటి సంఘాల ఎన్నికలను బహిష్కరించిందని తెలియడంతో నిరుత్సాహంగా వెనుదిరిగారు.

రాజీపడ్డారు... పదవీ కాలం పంచుకున్నారు

సత్యవేడు మండలం వీఆర్ కండ్రిగ చెరువు ఆయకట్టుదారుల సంఘ ఎన్నికల్లో టీడీపీ, బీజేపీలకు చెందిన ఇద్దరు పోటీ పడ్డారు. నాయకులు జోక్యం చేసుకుని ఇరువురి నడుమా సయోధ్య కుదిర్చారు. చెరో ఏడాది పదవిలో కొనసాగేలా ఒప్పందంతో రాజీ చేశారు. దీంతో బీజేపీ గోవిందరాజులుకు తొలి ఏడాది అధ్యక్షుడయ్యే అవకాశం దక్కింది.

ఇరు గ్రామాల మధ్య పోటీతో ఉద్రిక్తత

సత్యవేడు మండలం భూపతేశ్వరకోన చెరువు, బీరకుప్పం పెద్ద చెరువులకు చెందిన ఆయకట్టుదారుల సంఘాల ఎన్నికల్లో ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఈ సంఘాల పదవుల విషయంలో బీరకుప్పం, టీపీ కోట గ్రామాల రైతుల నడుమ తీవ్ర పోటీ నెలకొంది. పోలింగ్ కేంద్రాల వద్ద ఇరువర్గాల నడుమ తీవ్ర వాగ్వాదం జరిగింది. చివరికి పోలీసులు జోక్యం చేసుకోవడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది.

ఓట్లు తొలగించారంటూ ధర్నా

నాగలాపురం మండలం ఎస్ఎస్‌పురం గ్రామం ఫిరంగి చెరువు, నక్కల చెరువుల సంఘాలలో 150 మంది ఆయకట్టుదారులు తమ పేర్లు గల్లంతు చేశారని అధికారులపై ఆరోపణ చేశారు. దీనిపై విచారణ జరపాలని తహసీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా చేశారు.

వెంకటగిరిలో ఎన్నికల మాటున నేతల చేతివాటం

వెంకటగిరి నియోజకవర్గంలో సాగునీటి సంఘాల పదవులు ఆశిస్తున్న వారి నుంచీ అధికార పార్టీకి చెందిన ముఖ్యనేత పేరు చెప్పి కొందరు చేతివాటం చూపించారన్న ప్రచారం జరుగుతోంది. సాగునీటి సంఘం ప్రాముఖ్యతను బట్టి ఆశావహుల్లో ఒక్కొక్కరి నుంచీ రూ.1.50 లక్షలు మొదలు రూ.2.50 లక్షల వరకూ వసూలు చేసినట్టు ప్రచారం జరుగుతోంది.

పోటాపోటీ ఎన్నికలతో పలుచోట్ల ఉద్రిక్తత

వాకాడు మండలం కొండాపురంలో సాగునీటి సంఘం అధ్యక్ష పదవికి టీడీపీలోనే రెండు వర్గాలు పోటీ పడడంతో ఎన్నికలు వాయిదా పడ్డాయి. బాలాయపల్లి మండలం గొట్టికాడు గ్రామంలో వైసీపీకి చెందిన రైతులు వచ్చి తమ నుంచీ శిస్తులు కట్టించుకుని ఓటర్ల జాబితాలో తమ పేర్లు చేర్చాలని కోరారు. అధికారులు అంగీకరించకపోవడంతో వాగ్వాదానికి దిగారు. దీంతో గొడవలు జరుగుతాయని భావించిన అధికారులు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. సూళ్లూరుపేట మండలం కోటపోలూరులో టీడీపీలోనే రెండు వర్గాలు పోటీ చేయడంతో డీఎస్పీ చెంచుబాబు చేరుకుని భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఉదయం వాయిదా... సాయంత్రం ఏకగ్రీవ ఎన్నిక

కోట మండలం కొత్తపాలెంలో సాగునీటి సంఘానికి ఎన్నికలు జరగగా వైసీపీ అభ్యర్థి మీద టీడీపీ అభ్యర్థి గెలుపొందారు. ఇదే మండలం ఉత్తమ నెల్లూరులో ఉదయం కోరం లేక వాయిదా పడిన ఎన్నికలను సాయంత్రం కోరం ఉండడంతో తిరిగి నిర్వహించారు. ఎన్నిక ఏకగ్రీవమైంది.

బీజేపీ, జనసేన, వైసీపీలకూ పదవులు

చిట్టమూరు మండలంలో మొత్తం 30 సాగునీటి సంఘాలుండగా అందులో 28సంఘాలకు టీడీపీ మద్దతుదారులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగిలిన రెండింటిని మిత్రపక్షాలైన బీజేపీ, జనసేనలకు కేటాయించారు. చిన్న దరకాస్తు గ్రామంలో బీజేపీ మద్దతుదారు, ఆరూరు గ్రామంలో జనసేన మద్దతుదారు పదవులు దక్కించుకున్నారు. కాగా నారాయణవనం మండలంలో ఆరు సంఘాలకు గానూ ఐదు టీడీపీకి, ఒకటి వైసీపీకి దక్కాయి.



ఎన్నికల అధికారిని నిలదీస్తున్న రైతులు

రేపటి నుంచి పద్మావతీ ఆలయంలో ధనుర్మాస దర్శనం

తిరుచానూరు, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): తిరుచానూరులోని పద్మావతి అమ్మవారి ఆలయంలో సోమవారం నుంచి జనవరి 14వ తేదీ వరకు ఉదయం 5 నుంచి 6 గంటల వరకు ధనుర్మాస దర్శనం కల్పిస్తారని ఆలయ డిప్యూటీ ఈవో గోవిందరాజన్ పేర్కొన్నారు. శుక్రవారం ధనుర్మాస దర్శనం ఉండదని తెలిపారు. ధనుర్మాసం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆదివారం సాయంత్రం ఆలయంలో కార్తీక దీపోత్సవం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.



కక్షిదారులకు ధ్రువీకరణపత్రం అందిస్తున్న జిల్లా జడ్జి ఇ.భీమారావు

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

చిత్తూరు లీగల్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): మూడు నెలలకోసారి జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఇ.భీమారావు కోరారు. చిత్తూరు జిల్లా కోర్టుల ఆవరణంలో శనివారం జరిగిన లోక్ అదాలత్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడుతూ ప్రజలు కోర్టుల చుట్టూ తిరిగి జీవితాలను నాశనం చేసుకోకూడదని సూచించారు. లోక్ అదాలత్‌ను విజయవంతం చేసేందుకు పోలీసులు, న్యాయవాదులు కృషిచేయాలన్నారు. కక్షిదారులకు బీమాకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. డీఎల్ఎస్ఏ సెక్రటరీ భారతి, న్యాయమూర్తులు శ్రీదేవి, మాధవి, శ్రీనివాసులు, పద్మజ, విమల, న్యాయవాదుల సంఘం అధ్యక్షులు రాజేంద్రరెడ్డి పాల్గొన్నారు.

5317 కేసుల పరిష్కారం

ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని న్యాయస్థానాల్లో శనివారం జరిగిన లోక్ అదాలత్‌లో మొత్తం 5317కేసులు పరిష్కారమయ్యాయి.తిరుపతిలో 2029,చిత్తూరులో 901,మదనపల్లెలో 306, పలమనేరులో 130, కుప్పంలో 120, పుంగనూరులో 133, నగరిలో 188, పాకాలలో 108, శ్రీకాళహస్తిలో 337, సత్యవేడులో 311, వాయల్పాడులో 144, తంబళ్లపల్లెలో 115, పీలేరులో 121 కేసులు పరిష్కారమయ్యాయి. పుత్తూరు కోర్టులో మొత్తం 514 కేసులు పరిష్కారం కాగా, రూ.2.02 కోట్లతో సెటిల్‌మెంట్ జరిగింది. ఇందులో 33 సివిల్ కేసులు, 470 క్రిమినల్ కేసులు, 11 ప్రీ లిటిగేషన్ కేసులు పరిష్కారమయ్యాయి.


తిరుమలలో లావణ్యత్రిపాఠి

సినీ నటి లావణ్యత్రిపాఠి శనివారం ఉదయం వీఐపీ బ్రేక్ సమయంలో తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయాధికారులు ఆమెకు ప్రత్యేక దర్శనం కల్పించి, లడ్డూ ప్రసాదాలు అందించారు. ఆలయం వెలుపల ఆమెను చూసేందుకు సినీ అభిమానులు ఆసక్తి చూపారు.

- తిరుమల, ఆంధ్రజ్యోతి



అభివృద్ధి వెనకడుగు



జగన్ ప్రభుత్వం ఐదేళ్ల నిర్వాకం అమరావతిలో సీఎం చంద్రబాబు రెండు రోజులు నిర్వహించిన కలెక్టర్ల సమీక్షా సమావేశాల్లో బయటపడింది. అనేక అంశాల్లో తిరుపతి జిల్లా వెనుక వరుసలోనే నిలిచింది. రెవిన్యూ శాఖకు సంబంధించిన పలు అంశాల్లో రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలతో పోలిస్తే జిల్లా బాగా వెనుకబడింది. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం మొదలుకుని, సర్వే రాళ్లపై గత వైసీపీ ప్రభుత్వం చెక్కించిన పేర్లను తొలగించడం, రీసర్వే సమస్యల పరిష్కారం వరకూ జిల్లా అట్టడుగు స్థానంలో ఉండడం గమనార్హం.

- తిరుపతి, ఆంధ్రజ్యోతి

సమస్యలే తప్ప పరిష్కారాలేవి?

ప్రతి సోమవారమూ జిల్లా, డివిజన్, మండల కేంద్రాల్లో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందుతున్న రెవిన్యూ సంబంధ సమస్యల్లో సింహభాగం పరిష్కారం కావడం లేదు. ఈ ఏడాది జూన్ 15 నుంచీ ఈనెల 10వ తేదీ వరకూ రెవిన్యూకు సంబంధించిన అర్జీలు 5,586 అందాయి. వీటిలో 1,899 మాత్రమే పరిష్కారమయ్యాయి. మిగిలినవి పెండింగులో ఉన్నాయి. 34 శాతం సమస్యలు మాత్రమే పరిష్కారం కావడంతో జిల్లా అట్టడుగు స్థానంలో నిలిచింది.

రుణాల కత కంచికే

పీఎంఈజీపీ కింద ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.2.21 కోట్ల నిధులతో 78 యూనిట్లు మంజూరు చేయాలనేది లక్ష్యం కాగా గత నెల 20వ తేదీ నాటికి రూ.1.72 కోట్లతో 52 యూనిట్లు మంజూరు చేశారు. పీఎం విశ్వకర్మ పథకం కింద 47,428 దరఖాస్తులు నమోదు కాగా వాటిలో 8,073 మందికి మాత్రమే బేసిక్ ట్రైనింగ్ పూర్తి చేశారు. అందులోనూ 42 మందికే రుణాలు మంజూరు చేశారు. చివరికి 32 మందికి మాత్రమే రుణాలు విడుదల చేశారు. ముద్ర రుణాల కింద జిల్లాకు 413 యూనిట్లు లక్ష్యంగా నిర్ణయించారు. దానికోసం రూ.2.06 కోట్లు కేటాయించారు. అయితే రూ.87 లక్షలతో 66 యూనిట్లు మాత్రమే మంజూరయ్యాయి. లక్ష్యంలో 16 శాతం మాత్రమే సాధించి జిల్లా వెనుకబడింది.

రిజిస్ట్రేషన్ల ఆదాయం రూ.330.59 కోట్లు

రిజిస్ట్రేషన్ల ఆదాయంలో జిల్లా నాలుగో స్థానంలో నిలిచింది. ఈ ఏడాది జిల్లా రిజిస్ట్రేషన్ల శాఖ ద్వారా రూ.705.77 కోట్లు సాధించాలని ప్రభుత్వం లక్ష్యం నిర్దేశించింది. గత నవంబరు దాకా అందులో రూ.330.59 కోట్ల ఆదాయం సమకూరింది. ఈ మొత్తం వాస్తవానికి చాలా తక్కువే అయినప్పటికీ ఇతర జిల్లాల్లో ఈ మాత్రం కూడా కాలేదు.

ఫ్రీ హోల్డ్ చేసిన భూములు : 79,169.42 ఎకరాలు

నిబంధనలకు విరుద్ధంగా చేసినవి: 33,148.99 ఎకరాలు

అసైన్డ్ భూములు: 31049.46 ఎకరాలు

ఇనామ్ భూములు : 1974.22 ఎకరాలు

చుక్కల భూములు: 125.31 ఎకరాలు

రిజిస్టర్ అయిన ఫ్రీహోల్డ్ భూములు: 1760.77 ఎకరాలు


కృష్ణపట్నం భూముల కన్వెర్షన్ నాలుగేళ్లుగా పెండింగ్

కృష్ణపట్నం పోర్టుకు సంబంధించి జిల్లా పరిధిలో ఉన్న భూముల స్వభావాన్ని మార్చే ప్రక్రియను పూర్తి చేయడానికి నాలుగేళ్లుగా జిల్లా రెవిన్యూ అధికారులకు తీరికలేకపోయింది. జిల్లా పరిధిలో పోర్టుకు సంబంధించిన 1543.57 ఎకరాల భూములున్నాయి. ఈ వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా మార్చాల్సి ఉంది. దానికోసం 3 శాతం విలువతో ఎకరాకు రూ.4.18 లక్షల వంతున మొత్తం భూమికి రూ.1.93 కోట్లు ల్యాండ్ కన్వెర్షన్ ఫీజును పోర్టు అధికారులు 2020 అక్టోబరు 23న ప్రభుత్వానికి చెల్లించారు. నాలుగేళ్లు దాటినా కన్వెర్షన్ చేయలేదు. ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలని ప్రభుత్వం డెడ్‌లైన్ విధించింది.

సర్వే రాళ్లపై తొలగని జగన్ బొమ్మ

వైసీపీ ప్రభుత్వ నిర్వాకం అయిన సర్వే రాళ్లపై చెక్కిన జగన్ ఫొటో తొలగించే పనులు అలస్యం అవుతున్నాయి. 3,96,890 సర్వే రాళ్లు ఉండగా ఇప్పటివరకూ కేవలం 36,879 రాళ్లపై మాత్రమే పేర్లు తొలగించారు. అలాగే జిల్లాలో రీ సర్వేకి సంబంధించి 317 గ్రామసభలు జరిగాయి. వాటిల్లో మొత్తం 5,100 అర్జీలు వచ్చాయి. ఈ నెల 9వ తేదీ నాటికి అందులో కేవలం 916 మాత్రమే పరిష్కారమయ్యాయి.

25 లోపు విమానాశ్రయ పనులు



తిరుపతి విమానాశ్రయానికి సంబంధించి పెండింగులో ఉన్న పనులను ఈ నెల 25వ తేదీలోపు పూర్తి చేయాలని కలెక్టర్‌ను ప్రభుత్వం ఆదేశించింది. విమానాశ్రయానికి 1.66 ఎకరాల భూమి సేకరించి స్వాధీనం చేయాలని, ఇప్పటికే విమానాశ్రయ పరిధిలో ఉన్న 250 ఎకరాల భూమిని ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా పేరిట మ్యుటేషన్ చేయాలని ఆదేశాలు జారీ చేసింది. అలాగే విమానాశ్రయానికి అండర్‌గ్రౌండ్ హైటెన్షన్ లైన్ ఏర్పాటు చేయాలని ఆదేశించింది.

ఐటీ సంస్థలకు 565 ఎకరాలు

జిల్లాలో ఐటీ ఎలక్ట్రానిక్ మానుఫ్యాక్చరింగ్ క్లస్టర్ల ఏర్పాటుకు కనీసం 500 ఎకరాలు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం కలెక్టర్‌ను ఆదేశించింది. అలాగే తిరుపతి నగర పరిధిలో ఐటీ పార్కు కోసం 50 ఎకరాల అనువైన భూమిని గుర్తించి కేటాయించాలని ఆదేశించింది. తిరుపతిలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాశ్వత క్యాంపస్ ఏర్పాటుకు 15 ఎకరాలు కేటాయించాలని నిర్దేశించింది. ఇప్పటికే రేణిగుంట, ఏర్పేడు మండలాల పరిధిలో ఉన్న రెండు ఈఎంసీలలో ప్రజా రవాణా, నాణ్యమైన విద్యుత్, వైద్య సదుపాయం, పోలీస్ అవుట్ పోస్టు ఏర్పాటు చేయాలని ఆదేశించింది.

బలమైన పునాదులతోనే అద్భుత ఫలితాలు


బహుమతులు అందిస్తున్న అపర్ణ

రామచంద్రాపురం, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థులు భాష, గణితంలో పునాది బలంగా ఉంటేనే అద్భుతమైన ఫలితాలు సాధించగలరని రాష్ట్ర పరిశీలకులు అపర్ణ వెల్లడించారు.మండలంలోని మేడ్ల పాఠశాలలో జరుగుతున్న ఆరు రోజుల ఉపాధ్యాయుల శిక్షణ ముగింపు కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులు శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అసిస్టెంట్ అకాడమిక్ మానిటరింగ్ అధికారి మధు మాట్లాడుతూ నేర్చుకున్న అంశాలను తరగతి గదిలో అన్వయించాలని కోరారు. అనంతరం టీఎల్ఎం మేళాలో ప్రతిభ చూపిన ఉపాధ్యాయులకు బహుమతులు, హాజరైన వారందరికీ ధ్రువపత్రాలు అందించారు. కార్యక్రమంలో కేఆర్పీలు, డీఆర్పీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తిరుచ్చిపై శ్రీకృష్ణుడి చిద్విలాసం


ఉభయ దేవేరిలతో తిరుచ్చిపై ఊరేగుతున్న శ్రీకృష్ణుడు

తిరుచానూరు, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): తిరుచానూరులో కొలువైన రుక్మిణి, సత్యభామ సమేత శ్రీకృష్ణుడికి శనివారం సాయంత్రం తిరుమాడ వీధుల్లో వేడుకగా తిరువీధి ఉత్సవం జరిగింది. స్వామివారి జన్మనక్షత్రం రోహిణిని పురస్కరించుకుని ఆలయంలో అర్చకులు ఉత్సవర్లకు వేడుకగా అభిషేకం నిర్వహించారు. సాయంత్రం ఉభయదేవేరిలతో శ్రీకృష్ణుడు బంగారు తిరుచ్చిపై కొలువుదీరి ఆలయ మాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులకు అభయమిచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ ఈవో గోవిందరాజన్, ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ రమేష్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, చలపతి, సుభాస్కర్‌నాయుడు పాల్గొన్నారు.

వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలి


కుప్పంబాదూరు సబ్‌స్టేషన్‌ను పరిశీలిస్తున్న రామ్‌సింగ్

రామచంద్రాపురం, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): వినియోగదారులకు మెరుగైన సేవలందించాలని ఆంధ్రప్రదేశ్ విద్యుత్తు రెగ్యులేటింగ్ కమిషన్ చైర్మన్ రామ్ సింగ్ అన్నారు. శనివారం కుప్పంబాదూరులోని రాయలచెరువు విద్యుత్తు ఉపకేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ విద్యుత్తు సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు గిరిని అభినందించారు. కార్యక్రమంలో ఎస్ఈ సురేంద్రనాయుడు, డీఈ దేవా ఆశీర్వాదం, ఏడీఈ శంకరయ్య, సబ్ ఇంజనీరు దినేష్ చంద్రారెడ్డి, ఎస్పీడీసీఎల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో 108 కేసుల పరిష్కారం


లోక్ అదాలత్‌లో జూనియర్ సివిల్ జడ్జి పూర్ణిమదేవి

పాకాల, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో శనివారం జూనియర్ సివిల్ జడ్జి పూర్ణిమ దేవి ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 108 కేసులు పరిష్కరించారు. సివిల్, క్రిమినల్ ఎక్సైజ్ పెట్టీ కేసులకు సంబంధించి కక్షిదారులు రాజీ మార్గంలో పరిష్కరించుకున్నారు. కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యుడు, న్యాయవాది జి.గురుస్వామి నాయుడు, న్యాయవాదులు గౌరీశంకర్ రాజు, చంద్రమోహన్, రెడ్డెప్పనాయుడు, సుబ్రహ్మణ్యంరెడ్డి, ప్రవీణ్, ప్రకాష్, పోలీసులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

కోదండరాముడికి వెండి కిరీటం బహూకరణ


వెండి ఆభరణాలను అందజేస్తున్న దాతలు

చంద్రగిరి, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): చంద్రగిరిలోని కోదండరామస్వామి వారికి శనివారం స్థానిక సుశీల, నాథమునిరెడ్డి దంపతులు రూ.78 వేలు విలువైన 643 గ్రాముల వెండి కిరీటం, రెండు కర్ణ పత్రాలను బహూకరించారు. కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ జ్ఞానప్రకాష్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ మునిహరిబాబు, అర్చకులు శ్రీనివాసభట్టర్, సిబ్బంది పాల్గొన్నారు.

కృష్ణావతారంలో కల్యాణ వెంకన్న

చంద్రగిరి, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): శ్రీనివాసమంగాపురంలో వెలసిన కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం సాయంత్రం తిరుచ్చి వాహనంపై రుక్మిణీ సత్యభామ సమేత శ్రీకృష్ణుడు ఉత్సవర్లు భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక డిప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపినాథ్, సూపరింటెండెంట్లు రమేష్‌కుమార్, రాజ్‌కుమార్, మునిబాలకుమార్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ మునికుమార్, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ ధనశేఖర్, అర్చకులు బాలాజీ రంగాచార్యులు, శేషాద్రిచార్యులు, నారాయణాచార్యులు, పార్థసారధి, జమేదర్ చిరంజీవి, భక్తులు సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఏనుగుల దాడులు

భాకరాపేట, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): చిన్నగొట్టిగల్లు మండలంలో కొన్ని రోజులుగా ఏనుగుల దాడులు కొనసాగుతున్నాయి. పంటలను నష్టపరుస్తూనే ఉన్నాయి. శుక్రవారం రాత్రి ఎగవూరుకు చెందిన నాగరాజ, వెంకట రెడ్డయ్య, బయన్నకు చెందిన టమోటా, చెరకు పంటలను ధ్వంసం చేశాయి. భాకరాపేటకు చెందిన కర్రి కుమార్ మామిడి చెట్లను విరిచేసి ఫెన్సింగ్‌ను ధ్వంసం చేశాయి. దీంతో రైతులు పొలాలకు వెళ్లాలంటేనే భయాందోళన చెందుతున్నారు.

తిరుమలేశుడి సేవలో సుబుదేంద్రతీర్థ స్వామి


సుబుదేంద్రతీర్థ స్వామికి తిరుమలో పెద్ద మర్యాద

తిరుమల, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): కర్నూలు జిల్లాలోని మంత్రాలయం రాఘవేంద్ర మఠాధిపతి సుబుదేంద్రతీర్థ స్వామి శనివారం తిరుమల శ్రీవారిని పెద్దమర్యాదతో దర్శించుకున్నారు. ఉదయం నైవేద్య విరామ సమయంలో ఆలయం ముందున్న అఖిలాండం వద్దకు తన శిష్య బృందంతో కలిసి సుబు దేంద్ర తీర్థ స్వామి చేరుకోగా ఆలయ అర్చక బృందం, టీటీడీ ఈవో శ్యామలరావు ఆలయం నుంచి తీసుకెళ్లిన శఠారీని సమర్పించి ఇస్తికాఫల్ స్వాగతం పలికారు. అనంతరం మహద్వారం నుంచి ఆలయంలోకి వెళ్లిన సుబుదేంద్రతీర్థ స్వామి ధ్వజస్తంభాన్ని తాకుతూ గర్భాలయానికి చేరుకుని మూల విరాట్టును దర్శించుకున్నారు.

వేద పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ అవసరం



తిరుపతి (విశ్వవిద్యాలయాలు) డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): భారతీయ సంస్కృతి, సంప్రదాయాల రక్షణ కోసం వేద పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని మంత్రాలయ పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థ శ్రీపాదులు పేర్కొన్నారు. బ్రాహ్మణ సమాజం ఆధ్వర్యంలో కంచి మఠంలో స్మార్త, శ్రౌత విద్వాన్ మహాసభలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. రెండో రోజు కార్యక్రమానికి సుబుదేంద్ర తీర్థ ప్రసాదులు విచ్చేసి అనుగ్రహ భాషణం చేశారు. కంచి మఠంలో విజయేంద్ర సరస్వతి స్వామి, చంద్రమౌళీశ్వర స్వామి వారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా 200 మంది విద్యార్థులకు సర్టిఫికెట్లు, అధ్యాపకులకు సంభావనలు అందజేసి అభినందించారు. సంతానవేణుగోపాల, సుదర్శన హోమాలు చేపట్టారు. మహిళలు లలితా సహస్ర నామ పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సమాజ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'చలో కడప'ను విజయవంతం చేయండి

భాకరాపేట, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఈనెల 15న జరిగే 'చలో కడప' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భాకరాపేట ముస్లిం మైనారిటీ నాయకుడు షాజహాన్ అన్నారు. భాకరాపేటలో శనివారం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణలో భాగంగా జాతి ఐక్యత, సమానత్వం, సమగ్రత కోసం జామాయిత్-ఉలమా-ఏ-హింద్ ఆధ్వర్యంలో కడప జయరాజ్ గార్డెన్స్‌లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సభకు ముస్లిం మైనారిటీలందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ధనుర్మాసంలో ఆర్టీసీ ప్రత్యేక బస్సు యాత్ర

తిరుపతి(ఆర్టీసీ), డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : ధనుర్మాసంలో ప్రముఖ వైష్ణవాలయాలను సందర్శించే భక్తుల సౌకర్యార్థం సోమవారం నుంచి ఆర్టీసీ జిల్లా యంత్రాంగం ప్రత్యేక బస్సుయాత్రను ఏర్పాటు చేసినట్లు ప్రజారవాణాధికారి జగదీష్ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అత్తిరాల (పరశురామేశ్వరుడు), నందలూరు (సౌమ్యనాథస్వామి), ఒంటిమిట్ట (కోదండరాముడు), దేవునికడప, తడిగొండ (వేంకటేశ్వరస్వామి), పుష్పగిరి(కేశవాలయం), రంగనాథగుడి (రంగనాథ స్వామి), నరసింహకొండ, కదిరి, పెంచలకోన(నరసింహస్వామి), వేణుగోపాలస్వామి (కార్వేటనగరం), నారాయణవనం, శ్రీనివాసమంగాపురం (కల్యాణ వెంకటేశ్వరస్వామి), నాగలాపురం (మత్స్యావతార వేదనారాయణస్వామి), సురుటుపల్లి (పల్లికొండేశ్వరస్వామి), గోల్డెన్ టెంపుల్ (వేలూరు), కాంచీపురం (విష్ణు కంచి), వాల్మీకిపురం (రామాలయం) ఆలయాలను సందర్శించే ఏర్పాట్లు చేశారు. ఈనెల 16 నుంచి వచ్చేనెల 13వ తేదీ వరకు ఈ అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. మరింత సమాచారం కోసం డిపో మేనేజర్లు 9959225670 (తిరుపతి), 9959225671 (అలిపిరి), 7893723453 (మంగళం), 9959225673 (శ్రీకాళహస్తి), 9959225680 (పుత్తూరు), 9959225682 (సత్యవేడు), 9959225644 (గూడూరు, వాకాడు), 9959225646 (సూళ్లూరుపేట), 9959225647 (వెంకటగిరి)లలో సంప్రదించాలని కోరారు.

నీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవం


ఎన్నికైన వారిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే పులివర్తి నాని

భాకరాపేట, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): చిన్నగొట్టిగల్లు మండలంలో శనివారం జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి.చిన్నగొట్టిగల్లు చెరువు అధ్యక్షుడిగా తుపాకుల శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడిగా కొట్టే కృష్ణమూర్తి, పడమాలమ్మ చెరువు అధ్యక్షుడిగా కొమ్మిశెట్టి రాజేశ్వరి, ఉపాధ్యక్షులుగా సిద్ధముని ఎన్నిక కాగా.. సభ్యులుగా ఆరు మంది చొప్పున సభ్యులుగా ఎంపిక య్యారు. ఎన్నికల అధికారులుగా సోమశేఖర రెడ్డి, సుబ్రహ్మణ్యం, సూర్య ప్రకాశ్‌రెడ్డి వ్యవహరించారు. సాగునీటి సంఘాల ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన కూటమి అభ్యర్థులు ఎమ్మెల్యే పులివర్తి నానిని ఆయన స్వగృహంలో కలిశారు. సభ్యులను ఎమ్మెల్యే నాని శాలువలతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షులు బెల్లంకొండ మురళీ, నాయకులు శివకుమార్, జనసేన నేత రూపేష్ కుమార్, మోహన్ రెడ్డి, మల్లికార్జునరెడ్డి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

●తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలంలో కుంట్రపాకం, వేమూరు పంచాయతీల్లో సాగునీటి సంఘ ఎన్నికలు శనివారం ఏకగ్రీవమైనట్లు మండల ఎన్నికల అధికారి ఎస్ఎం రవిశంకర్ తెలిపారు. కుంట్రపాకం సాగునీటి సంఘ అధ్యక్షులుగా ఈతమాకుల మునికృష్ణయ్య యాదవ్, ఉపాధ్యక్షుడుగా ఆర్.ఉదయ్‌భాస్కర్ రెడ్డి, వేమూరు సంఘ అధ్యక్షుడిగా ఎన్.గోపాల్ నాయుడు, ఉపాధ్యక్షుడిగా వి.భువనేశ్వర ఆచారి, ఎన్నికైన అభ్యర్థులను ఎమ్మెల్యే పులివర్తి నాని అభినందించారు. టీడీపీ రూరల్ మండలాధ్యక్షుడు ఈశ్వర్‌రెడ్డి, నాయకులు గణపతినాయుడు, శ్రీధర్‌నాయుడు, అమిలినేని మధు, మధుశేఖర్, చెంచురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● చంద్రగిరి: మండలంలోని సాగునీటి సంఘం ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. మండలంలోని పది చెరువులకు చైర్మన్, వైస్‌చైర్మన్, టీసీ మెంబర్లను ఏకగ్రీవకంగా ఎన్నుకున్నారు. అరిగిలవారిల్లె వద్ద మాలవాని చెరువుకు చైర్మన్‌గా నగరం చెంగ్రాయలు శెట్టి, వైస్‌చైర్మన్‌గా దళవాయి మునీంద్ర, పోట్లకోన చెరువుకు చైర్మన్‌గా అబ్బూరి నాగభూషణమ్మ, వైస్‌చైర్మన్‌గా ఎం.పురంధర్‌నాయుడు, కల్‌రోడ్డుపల్లె వద్ద పాలేటికోన చెరువుకు చైర్మన్‌గా పాలడుగు అమరనాథనాయుడు, వైస్‌చైర్మన్‌గా జయకుమార్, మూలపల్లి చెరువుకు చైర్మన్‌గా జి.హేమాద్రినాయుడు, వైస్‌చైర్మన్‌గా సుధాకర్‌నాయుడు, కొండ్రెడ్డికండ్రిగ చెరువుకు కె.గురుస్వామినాయుడు, వైస్‌చైర్మన్‌గా తాతమ్మ, వెంకటాపతి, కణితమడుగు చెరువుకు చైర్మన్‌గా అబ్బూరి భాస్కర్‌నాయుడు, వైస్‌చైర్మన్‌గా వడ్డమూడి చక్రవర్తి, ఎ.రంగంపేట పంచాయతీలోని నాగపట్ల చెరువుకు చైర్మన్‌గా ఎం.వెంకట సుబ్బయ్య, వైస్‌చైర్మన్‌గా సుబ్బరామిరెడ్డి, పుల్లయ్యగారిపల్లె వద్ద కందంకాలువకు చైర్మన్‌గా చిత్రకేశవులునాయుడు, వైస్‌చైర్మన్‌గా దొరస్వామి నాయుడు, వెంకట్రాయుని చెరువుకు చైర్మన్‌గా మేడసాని జయచంద్రనాయుడు, వైస్‌చైర్మన్‌గా వి.లోకనాథం ఆచారి, జర్లకోన చెరువుకు చైర్మన్‌గా టి.శివశంకర్‌రెడ్డి, వైస్‌చైర్మన్‌గా బి.రాజశేఖర్ రెడ్డిలతో పాటు పలువురిని సభ్యులుగా ఏకగ్రీవకంగా ఎన్నుకున్నారు.

●రామచంద్రాపురం: మండలంలో 12 చెరువులకు గాను 72 మంది సభ్యులను.. ఒక్కో నీటి సంఘానికి అధ్యక్ష, ఉపాధ్యక్షులను ఎన్నుకున్నారు. పోలింగ్ కేంద్రాలను తహసీల్దారు వెంకటరమణ, ఎంపీడీవో ఇందిర, ఇరిగేషన్ ఏఈ యతిరాజులు పరిశీలించారు. రాయలచెరువు నీటి సంఘ అధ్యక్షులుగా కె.అర్జున్‌నాయుడు, ఉపాధ్యక్షులుగా త్యాగరాజులు ఎన్నికయ్యారు. అనుపల్లె చెరువుకు జగదీష్, గంగయ్య, పిళ్లారికోన చెరువుకు కృష్ణయ్య, భాస్కర్‌నాయుడు, సంగటిముద్దల కోన చెరువుకు కుప్పస్వామినాయుడు, నాగేశ్వరరావు, కిట్రకోన చెరువుకు నాదమునిరెడ్డి, మునిరత్నంనాయుడు, అమ్మగారి చెరువుకు మధుసూదన్, నీరజ, పుల్లుట్లవారి చెరువుకు తులసిబాబునాయుడు, రాజశేఖర్, కోడిచెరువుకు మల్లీశ్వరమ్మ, కస్తూరమ్మ, కుప్పంబాదూరు చెరువుకు దొరస్వామినాయుడు, నరసింహులు, అన్నాసామి గండి చెరువుకు శ్రీనివాసులురెడ్డి, భాస్కర్‌రెడ్డి, బొప్పరాజుపల్లి చెరువుకు హనుమంతయ్య, రామకృష్ణారావు, గుండాల వంక చెరువుకు అధ్యక్షులుగా నరసింహారెడ్డి, ఉపాధ్యక్షులుగా కృష్ణయ్య ఎన్నికయ్యారు. గెలుపొందిన వారు ఎమ్మెల్యే పులివర్తి నానిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన వీరిని సన్మానించారు. టీడీపీ అధ్యక్షుడు తిరుమలరెడ్డి, జిల్లా నాయకులు చిన్నబాబు, జనార్దన చౌదరి, మాజీ ఎంపీపీ బిందు మాధవి, హరిప్రసాద్, నరసింహారెడ్డి, సురేంద్రనాయుడు, రామిరెడ్డి, జేడీ జగన్, విజయకుమార్, వెంకటప్రసాద్, దినేష్, మహేష్, మాధవయ్య పాల్గొన్నారు.

●ఎర్రావారిపాలెం: మండలంలోని కోటకాడపల్లె సిద్ధలగండి ప్రాజెక్టు నీటి సంఘం అధ్యక్షులుగా వెంకట్రమణ, ఉపాధ్యక్షులుగా నాగభూషణ, నెరబైలు పంచాయతీలోని నల్ల సముద్రం సాగు నీటి సంఘం అధ్యక్షుడిగా సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులుగా మనోహర్, చింతగుంట పంచాయతీలోని అయ్యపురెడ్డి చెరువు సాగునీటి సంఘం అధ్యక్షుడిగా శంకర్, ఉపాధ్యక్షులుగా సుజాత ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు ఖాదర్‌బాషా, మాలతీ, కృష్ణారెడ్డి ధ్రువీకరణ పత్రాలు అందించారు.

●పాకాల: మండలంలోని తొమ్మిది సాగునీటి సంఘాల ఎన్నికలు శనివారం ఏకగ్రీవంగా జరిగాయి. కమ్మవెంకట్రాయని చెరువు సంఘం అధ్యక్షుడిగా వి.వేణుగోపాల్, ఉపాధ్యక్షుడిగా పి.రాజగోపాల్‌నాయుడు, కానుగలవంక చెరువు అధ్యక్షుడిగా పి.రామ్మూర్తిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా కె.పరంధామనాయుడు, పత్తికొండవంక గుట్లవానివంక చెరువు అధ్యక్షుడిగా జి.హరినాథ్, ఉపాధ్యక్షుడిగా నాగరత్నమ్మ, కోనేటి చెరువు అధ్యక్షుడిగా వి.జయచంద్రనాయుడు, ఉపాధ్యక్షుడిగా పి.వెంకట్రామయ్య, వెంకట్రాయని చెరువు అధ్యక్షుడిగా జి.పీరుల్లా సాహెబ్, ఉపాధ్యక్షుడిగా రామ్మూర్తి, కుల్లప్పరెడ్డి చెరువు అధ్యక్షుడిగా వి.రఘునాథనాయుడు, ఉపాధ్యక్షుడిగా ఆంధ్రబాబునాయుడు, పెద్దచెరువు అధ్యక్షుడిగా పి.అర్జున్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా ఆర్.రాజేంద్రనాయుడు, రామసముద్రం చెరువు అధ్యక్షుడిగా బి.నరసింహులు, ఉపాధ్యక్షుడిగా దేవరాజులు, పదిపుట్లబైలు రిజర్వాయర్ అధ్యక్షుడిగా పి.వెంకటస్వామి, ఉపాధ్యక్షురాలుగా పి. జానకి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఇరిగేషన్ డీఈ రెడ్డి సురేష్ తెలిపారు.

స్నేహితులను కలవడానికి వచ్చి..

● ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న లారీ
● ప్రియుడి ఎదుటే ప్రేయసి దుర్మరణం


హేమలత (పాతచిత్రం)


ఘటనా స్థలంలో విలపిస్తున్న వినయ్

శ్రీకాళహస్తి, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): వారిద్దరూ ప్రేమికులు.. స్నేహితులను కలవడానికి తిరుపతికి వచ్చారు.. తిరుగు ప్రయాణంలో శ్రీకాళహస్తి పట్టణంలోని వీఎంపల్లి వద్ద శనివారం మధ్యాహ్నం చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో ప్రియురాలు మరణించింది. ప్రియుడు ఆవేదనతో కుంగిపోయాడు. బాధితుడి వివరాల మేరకు.. నెల్లూరు జిల్లా సంగం సమీపంలోని కొరిమెర్లకి చెందిన వినయ్(23), కావలి సమీపంలోని జలదంకి గ్రామానికి చెందిన హేమలత(23) డిగ్రీ పూర్తి చేసి, మూడేళ్ల క్రితం నెల్లూరులోని నైపుణ్యాభివృద్ధి శిక్షణ సంస్థలో శిక్షణ పొందారు. శిక్షణానంతరం చెన్నైలోని ఓ ప్రైవేటు టెలికాలింగ్ సంస్థలో ఉద్యోగంలో చేరారు. ఆ సమయంలో వీరి స్నేహం ప్రేమగా మారింది. ఈ క్రమంలో రెండు రోజుల క్రితం ఇద్దరూ కలిసి తిరుపతిలో స్నేహితులను కలిసేందుకు వచ్చారు. వీరితో పాటు నెల్లూరుకు చెందిన విజయ్ కూడా వచ్చాడు. స్నేహితులను కలిసి తిరుమలకు వెళ్లి శనివారం నెల్లూరుకు బయలుదేరారు. రెండు ద్విచక్ర వాహనాలపై వెళతుండగా శ్రీకాళహస్తి పట్టణం వీఎం పల్లి వద్ద కర్ణాటక నుంచి విజయవాడకు రైలు చక్రాల లోడుతో వెళుతున్న లారీ పక్కన భాగం హేమలత బ్యాగును తగులుకుంది. రోడ్డు పక్కన మట్టిపై ద్విచక్ర వాహనం సహా వినయ్ పడిపోయాడు. హేమలత లారీ కింద పడటంతో నుజ్జునుజ్జు అయ్యింది. ప్రేయసి మరణాన్ని చూసిన వినయ్ కుప్పకూలిపోయాడు. విజయ్ వినయ్‌ను సముదాయించాడు. హృదయ విదారక ఘటన చూసిన వారి గుండెలన్నీ చెమ్మగిల్లాయి. శ్రీకాళహస్తి రెండవ పట్టణ పోలీసులు లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని, హేమలత మృతదేహాన్ని శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రి తరలించారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీవారి సేవలో సినీ ప్రముఖులు



నవీన్ చంద్ర, బాబా భాస్కర్

తిరుమల, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): తిరుమల శ్రీవారిని శనివారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. హీరో వరుణ్‌తేజ్ సతీమణి, హీరోయిన్ లావణ్య త్రిపాఠి, హీరో నవీన్‌చంద్ర, కొరియోగ్రాఫర్ బాబా భాస్కర్ ఉదయం వీఐపీ బ్రేక్ సమ యంలో శ్రీవారిని దర్శించు కున్నారు.

వస్తురవాణాలో ఆర్థికాభివృద్ధి సాధించండి

తిరుపతి(సెంట్రల్)డిసెంబరు14(ఆంధ్రజ్యోతి): దక్షిణమధ్య రైల్వేలో వస్తు రవాణా ద్వారా ఆర్థికాభివృద్ధి సాధించడానికి వ్యాపారులు అధికారులకు సహకరించాలని రైల్వే బోర్డు అడిషనల్ మెంబరు కేఆర్‌కే రెడ్డి కోరారు. రేణిగుంట రైల్వే స్టేషన్‌లో శనివారం వీఐపీ చాంబర్‌లో అధికారులు, వ్యాపారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గూడ్స్ రైళ్ల ద్వారా వ్యాపారం అభివృద్ధి చెందేలా వ్యాపారులకు అవసరమైన వసతులను కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ల్యాంకో, ఏర్పేడు గిడ్డంగుల యజమానులు, మదర్ మిల్క్ యజమానులు దక్షిణ మధ్యరైల్వే సీఎఫ్‌టీఎం డాక్టర్ సుదర్శన్, సీనియర్ డీసీఎం మనోజ్‌కుమార్, స్టేషన్ డైరెక్టర్ కుప్పాల సత్యనారాయణ, ఐపీఎఫ్ సందీప్ కుమార్ పాల్గొన్నారు.

స్విమ్స్‌లో 'హెల్ప్‌లెస్ డెస్క్'



తిరుపతి(వైద్యం), డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): స్విమ్స్‌లో వైద్యం కోసం వచ్చే రోగులకు అడుగడునా సిబ్బంది నిర్లక్ష్యం తారసపడుతుంది. వైద్య పరీక్షలు రిపోర్టులు తీసు కోవాలన్నా, తీసుకున్న మందులను ఎలా వాడాలన్నా ఎవరిని అడగాలో తెలియని పరిస్థితి కొనసాగుతోంది. హెల్ప్‌డెస్కులు కాస్త హెల్ప్‌లెస్ డెస్కులుగా మారాయని రోగులు విచారం వ్యక్తం చేస్తున్నారు. ● స్విమ్స్ పాథాలజీ విభాగంలో వైద్య పరీక్షలు చేయించుకున్న రోగుల పరీక్ష ఫలితాలను పక్కనే ఉన్న పోర్టర్ సర్వీస్‌లో అందిస్తారు. అదే చాంబర్‌లో హెల్ప్‌డెస్క్‌ను అధికారులు ఏర్పాటు చేశారు. ఇక్కడ సిబ్బంది సక్రమంగా అందుబాటులో ఉండడం లేదు. రిపోర్టులు ఇవ్వడంలో తీవ్ర జాప్యం చేస్తున్నారు. రోగులు, వారి సహాయకులు ఇబ్బందులు పడుతున్నారు. ● రోగులకు అవసరమైన మందులను స్విమ్స్‌లోని ఓపీ విభాగంలో ఉన్న భారతీయ జనౌషధి మందుల దుకాణంలో అందిస్తారు. అక్కడ తీసుకున్న మందులను ఎలా వినియోగించాలో రోగులకు వివరించేందుకు పక్కనే ఇద్దరు సిబ్బందితో ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేశారు. అక్కడి సిబ్బంది నిత్యం ఫోన్లలో మునిగి పోతు న్నారు. రోగులకు మందులు ఎలా వాడాలో చెప్పే వారు కరువయ్యారు. ఉన్నతాధికారులు పరిశీలించి చర్యలు చేపట్టాలని రోగులు, సహాయకులు కోరుతున్నారు.

స్విమ్స్‌కు జాతీయస్థాయి హోదా కల్పించాలి

తిరుపతి (ఉపాధ్యాయనగర్), డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): స్విమ్స్ వైద్య సంస్థకు జాతీయస్థాయి హోదా తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకోవాలని టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి కోరారు. ఈ మేరకు శనివారం తిరుపతిలోని ఈవో బంగళాలో ఈఓ శ్యామలరావును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎయిమ్స్, జిప్మర్, నిమాన్స్ తరహాలో స్విమ్స్‌ను తీర్చిదిద్దితే రాయలసీమ ప్రజలకు శ్రీవారి పేరున అత్యుత్తమ వైద్యసేవలు అందించవచ్చని ఈఓకు వివరించారు. స్విమ్స్‌కు జాతీయస్థాయి హోదా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా కేంద్రప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించేలా చూడాలని కోరారు. కేంద్రానికి ప్రతి పాదనలు పంపితే తరువాత కేంద్రంలోని పెద్దలతో మాట్లాడి జాతీయ స్థాయి హోదా తీసు కొచ్చేందుకు తనవంతుగా కృషిచేస్తానని చెప్పారు. ధర్మకర్తల మండలిలో చర్చించి చర్యలు తీసుకుంటామని ఈవో హామీ ఇచ్చారు.

22న గణిత ప్రతిభా పరీక్ష


పరీక్ష సమాచార పత్రాన్ని ఆవిష్కరిస్తున్న విశ్వనాథరెడ్డి, విశ్వచందన్, అపుస్మా నాయకులు.

తిరుపతి(విద్య), డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): విశ్వం విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఈనెల 22వ తేదీన గణిత ప్రతిభా పరీక్ష నిర్వహించనున్నట్లు కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్.విశ్వనాథ్‌రెడ్డి తెలిపారు. శ్రీనివాస రామానుజన్ ఇండెలిబ్లే మాథమాటిక్స్ టాలెంట్ టెస్ట్‌కు సంబంధించిన సమాచార పత్రికను అపుస్మా నాయకులతో కలిసి విశ్వనాథరెడ్డి శనివారం ఆవిష్కరించారు. స్థానిక వరదరాజనగర్‌లోని విశ్వం టాలెంట్ స్కూల్లో జరిగిన ఈ కార్యక్రమంలో విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ రామానుజన్ జయంతిని పురస్కరించుకుని విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకుగాను ఈ ప్రతిభా పరీక్షను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 5 నుంచి 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు పరీక్షకు అర్హులని వివరించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ బహుమతిగా రూ. 20 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.10 వేలు, తృతీయ బహుమతిగా రూ. 5 వేలతోపాటు ప్రశంసా పత్రాలను అందజేయనున్నట్లు వెల్లడించారు. వరదరాజనగర్‌లోని విశ్వం టాలెంట్ స్కూల్‌తోపాటు బాలాజీ కాలనీలోని ఎంఎంటీజీ స్కూల్ కేంద్రాలుగా పరీక్ష జరుగనుందని తెలియజేశారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు 8688888802 నంబరులో వాట్సప్ ద్వారా తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. అపుస్మా నాయకులు వెంకటేశ్వర్లు, రవీంద్రరెడ్డి, భాస్కర్‌రాజు, ఎస్.ఎం. బాష, విశ్వం స్కూల్ అకడమిక్ డైరెక్టర్ విశ్వచందన్‌రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని సమాచార పత్రికను ఆవిష్కరించారు.

రేపు మహతిలో 'పడమటి గాలి'ప్రదర్శన

తిరుపతి (జీవకోన)/ విశ్వవిద్యాలయాలు, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): మహతి కళాక్షేత్రంలో ఈ నెల 16వ తేదీ సోమవారం సాయం త్రం 6గంటలకు పడమటి గాలి నాటకాన్ని ప్రదర్శించనున్నట్లు బీసీ సంఘర్షణ సమితి నాయకులు అక్కినపల్లి లక్ష్మయ్య తెలిపారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మానవ సంబంధాలు కనుమరుగైపోతున్న నేటి కాలంలో ఆ సంబంధ బాంధవ్యాలను గుర్తుచేసే విధంగా నాటకం ఉంటుందన్నారు. ప్రధానంగా రైతుల దయనీయ స్థితి కళ్లకట్టినట్లు ఉంటుందని తెలియజేశారు. ఈ నాటకాన్ని ప్రతి ఒక్కరూ తిలకించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘర్షణ సమితి నేతలు కట్టమంచి చంద్రబాబు, శాఖ ప్రభాకర్, విడగొట్టి రమణ, శ్రీమంతుల రామయ్య, సుబ్రహ్మణ్యం, శేఖర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పల్లెల్లో రైతులకు ఆహ్వానం

నాటక ప్రదర్శనకు సంబంధించిన ఆహ్వాన పత్రాలను నిర్వాహకులు పల్లెల్లోని రైతులకు పొలాలకు వెళ్లి అందజేశారు. తిరుపతి రూరల్ మండలంలోని దుర్గసముద్రం, చిగురువాడ, తనపల్లె, రామచంద్రాపురం మండలం నడవలూరు, వెంకటరామాపురం, నెన్నూరు మిట్టూరు, సీ రామాపురం గ్రామాల్లోని రైతులను కలిసి ఆహ్వాన పత్రికలు అందించారు. ఈ కార్యక్రమంలో తెలుగు భాషోద్యమ సమితి ప్రతినిధులు తమటం రామచంద్రరెడ్డి, నాదెండ్ల శ్రీమన్నారాయణ, రమేష్‌బాబు పాల్గొన్నారు.

ఉద్యోగుల బ్యాడ్మింటన్ జాతీయ పోటీలకు ఎస్వీ వైద్య కళాశాల ఉద్యోగి



తిరుపతి (వైద్యం), డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): విజయవాడలో శనివారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఉద్యోగుల పోటీల్లో బ్యాడ్మింటన్‌లో ఎస్వీ వైద్య కళాశాల జూనియర్ అసిస్టెంట్ కె.శశిభూషణ్‌రావు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. సింగిల్స్ విభాగంలో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. వచ్చే ఏడాది జనవరి 3న ఢిల్లీలో నిర్వహించే జాతీయ పోటీల్లో పాల్గొనేందుకు జాతీయ సివిల్ సర్వీస్ కల్చర్ అండ్ స్పోర్ట్స్ బోర్డు న్యూఢిల్లీ వారు శశిభూషణ్‌రావును ఎంపిక చేశారు. ఎస్వీ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖరన్, సిబ్బంది ఆయన్ను అభినందించారు.

ఆంజనేయులుకు డాక్టరేట్

తిరుపతి అర్బన్, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): కరకంబాడి రోడ్డులోని భూపాల్ హౌసింగ్‌కాలనీకి చెందిన ఎస్.ఆంజనేయులును డాక్టరేట్ వరించింది. స్కిల్‌డెవలప్‌మెంట్ ట్రైనింగ్ సెంటర్ నిర్వహణతో పాటు 24ఏళ్లగా సామాజికసేవ(మెడికల్ క్యాంపులు, ప్లేస్‌మెంట్స్ వంటి సేవలు)లను విశేషంగా అందించారు. దీంతో చత్తీస్‌ఘడ్‌కు చెందిన భారత్‌వర్చువల్ యూనివర్సిటీ ఫర్ పీస్ అండ్ ఎడ్యుకేషన్‌వారు ఆయన సేవలను గుర్తించి డాక్టరేట్ ప్రకటించింది. ఈ మేరకు శనివారం బెంగళూరులోని ఓ హోటల్లో జరిగిన కార్యక్రమంలో యూనివర్సిటీ డీన్ డాక్టర్ స్వామినాథన్ చేతులు మీదుగా డాక్టరేట్‌పట్టా, జ్ఞాపికను అందుకున్నారు. అనంతరం శాలువకప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సుప్రీంకోర్టు స్టాండింగ్ కమిటీ మెంబర్స్ డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ రాగసందేశ్ తదితరులు పాల్గొన్నారు.

టీటీడీ ఉద్యోగుల సిఫార్సుకు దర్శన టిక్కెట్లు మంజూరు చేయండి

తిరుపతి అర్బన్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): నూతన ఆంగ్ల సంవత్సరం జనవరి 10నుంచి 19వరకు పదిరోజుల పాటు జరిగే వైకుంఠ ఏకాదశి పర్వదినాల్లో ఉద్యోగుల సిఫార్సు లేఖలకు దర్శన టిక్కెట్లు కేటాయించాలని టీటీడీ ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు, ఎంప్లాయీస్ బ్యాంకు డైరెక్టర్ చీర్ల కిరణ్ ఉన్నతాధికారులకు విజ్ఞప్తిచేశారు. ఈ మేరకు శనివారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. టీటీడీ ఉద్యోగుల బంధుమిత్రులు వస్తుంటారని, వారిసౌకర్యార్థం ఒక రెఫరల్‌పై పదిమందికి రూ. 300 టిక్కెట్లు కేటాయించాలని కోరారు.

విద్యుత్ పొదుపు చేయండి

తిరుపతి(ఆటోనగర్)డిసెంబరు14(ఆంధ్రజ్యోతి): 'విద్యుత్ పొదుపు చేయండి ప్రగతికి దోహద పడండి' అని సదరన్ డిస్కం తిరుపతి సర్కిల్ ఎస్ఈ సురేంద్రనాయుడు పిలుపునిచ్చారు. జాతీయ ఇంధనం పొదుపు వారోత్స వాల్లో భాగంగా తిరుపతి ఎస్ఈ కార్యాలయంలో శనివారం ఇంధనం పొదుపు చేయాల్సిన అంశాల మీద ముద్రించిన కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మార్కెట్‌లో లభిస్తున్న ఫైవ్‌స్టార్ రేటింగ్ వస్తువుల వినియోగం వల్ల విద్యుత్ పొదుపు చేయవచ్చునని పేర్కొన్నారు. ఇళ్లలో అనవసరమైన సమయాల్లో విద్యుత్ వినియోగించకుండా పొదుపు చేయాలని కోరారు. వారంరోజుల పాటు ఈ వారోత్సవాలు నిర్వహిస్తామన్నారు. ఈఈలు వాసవీలత, బాలాజీ, చంద్రశేఖర్, వాసురెడ్డి, భాస్కర్ నాయుడు, జయప్రకాష్ పాల్గొన్నారు.

ఘనంగా ఎనర్జీ కన్జర్వేషన్ డే



కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు

తిరుపతి (విశ్వవిద్యాలయాలు) డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): పద్మావతి యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీలో ఎనర్జీ కన్జర్వేషన్ డే ఘనంగా నిర్వహించారు. ట్రిపుల్‌ఈ విభాగం ఈ కార్యక్రమాన్ని చేప్టింది. ఇందులో ఎస్పీడీసీఎల్ మాజీ సీఎండీ రంగనాథం, విశ్రాంత ఇంజనీర్ దేవేంద్రనాథ్‌రెడ్డి మాట్లాడారు. ఎనర్జీని పొదుపు చేయడం ద్వారా భవిష్యత్తు తరాలకు మేలు చేసిన వారవుతారని తెలిపారు. ఇది ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ హిమబిందు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మార్మోగిన గోవింద నామ స్మరణ



నగర సంకీర్తనలో పాల్గొన్న భజన కళాకారులు

తిరుపతి (విశ్వవిద్యాలయాలు) డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): గోవింద నామ స్మరణతో నగరంలోని ప్రధాన మార్గాలు మార్మోగాయి. స్థానిక భజన మండలి ఆధ్వర్యంలో శనివారం నగర సంకీర్తన కార్యక్రమాన్ని చేపట్టారు. తెల్లవారుజామున 5 గంటల నుంచి 100 మంది కళాకారులు, భక్తులు తిరునామాలు ధరించి, సంప్రదాయ దుస్తులు, మంగళ వాయిద్యాలతో గోవింద నామ సంకీర్తనలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో గుండాల గోపీనాథరెడ్డి, వాసు, వెంకటాద్రి, మునికృష్ణ, సూర్యప్రకాష్, సుబ్రమణ్యంరెడ్డి, విక్రం, గంగయ్య, మురళిరెడ్డి, కల్యాణి, జయమ్మ, పద్మావతి పాల్గొన్నారు.

కోలాహలంగా పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం



తిరుపతి (విద్య), నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల పూర్వ విద్యా ర్థుల సమ్మేళనం శనివారం కోలాహలం గా జరిగింది. 1989-93 బ్యాచ్‌కు చెందిన ఈఈఈ విభాగం విద్యార్థులు కళాశాల వేదికగా కలిశారు. 31 సంవత్సరాల తర్వాత కలిసిన మిత్రులు ఆప్యాయంగా ఒకరినొకరు పలుకరించుకున్నారు. యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అలనాటి విషయాలను గుర్తుచేసుకుంటూ ఆనంద పరవశులయ్యారు. ఈ సందర్భంగా అలనాటి ప్రిన్సిపల్ విజయ్‌కుమార్‌రెడ్డి, విశ్రాంత గురువులు కేవీ రమణబాబు, రాధాకృష్ణ, సూరిలను ఘనంగా సన్మానించారు. అలాగే కళాశాల ట్రిపుల్ ఈ విభాగానికి చెందిన ప్రయోగశాలకు రూ. 10 లక్షల విలువ జేసే పరికరాలను విరాళంగా అంజేస్తున్నట్టు ప్రకటించారు. ఈ కార్యక్రమాల్లో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.ద్వారకనాథరెడ్డి, విభాగాధిపతులు డాక్టర్ ఎస్వీ గౌరీశంకర్, గోపీకృష్ణ, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ పట్ల అప్రమత్తత అవసరం



వాకర్స్‌ను ఉద్దేశించి మాట్లాడుతున్న డాక్టర్ ప్రశాంత్


తిరుపతి(జీవకోన),డిసెంబరు14(ఆంధ్రజ్యోతి): క్యాన్సర్ పట్ల అప్రమత్తత అవసరమని టాటా క్యాన్సర్ ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్, క్యాన్సర్ నిపుణులు డాక్టర్ ప్రశాంత్ అన్నారు. శనివారం కరకంబాడి రోడ్డులోని వినాయకసాగర్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ తిరుపతి శ్రీనివాస, వినాయకసాగర్ వాకర్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంద్భంగా డాక్టర్ ప్రశాంత్ మాట్లాడుతూ ధూమపానం, ఊబకాయం గల వారికి క్యాన్సర్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. వాకర్స్ సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ తిరుపతి శ్రీనివాస అధ్యక్షులు అర్కాట్ కృష్ణప్రసాద్, జగన్నాథం, ఆకుల వెంకటరమణమూర్తి, వినాయకసాగర్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాలాజీనాయుడు, శివారెడ్డి, కృష్ణంరాజు, రామస్వామి, నరసింహయ్య, శాంతి, కమలమ్మ పాల్గొన్నారు.

కిడ్నీ శస్త్రచికిత్స విజయవంతం



తిరుపతి (వైద్యం),డిసెంబరు14 (ఆంధ్రజ్యోతి): క్లిష్టతరమైన కిడ్నీ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించినట్టు స్థానిక అశోక్‌నగర్‌లోని చైత్ర హాస్పిటల్ నిర్వాహకులు, ప్రముఖ యూరాలజిస్టు డాక్టర్ శ్యామసుందర్ తెలిపారు. శ్రీకాళహస్తి సమీపంలోని ఆళత్తూరు గ్రామానికి చెందిన సురేంద్ర (25) కిడ్నీలు రెండూ ఓ పెద్ద బంతిలా కలిసిపోయి బాగా ఉబ్బి కిడ్నీ పాడైపోయి తీవ్ర ఇబ్బందితో తమను సంప్రదించారని వెల్లడించారు. లాప్రోస్కోపీ ద్వారా ఆపరేషన్ చేసి పాడైపోయిన కిడ్నీని విజయవంతంగా వేరుచేశామని వివరించారు. తక్కువఖర్చుతో సరైన చికిత్స అందించడంతో అతను కోలుకున్నాడని డాక్టర్ శ్యామ్‌సుందర్ పేర్కొన్నారు.






అందాల మల్లిమడుగు

వానకురిస్తే చాలు తిరుపతి అందాలు ఇనుమడిస్తాయి. పరిసరాల్లో సందర్శకుల సందడి పెరుగుతుంది. రేణిగుంట మండలంలోని మల్లిమడుగు ప్రాజెక్టు నుంచి రాళ్ళను ఒరుసుకుంటూ ఉరకలెత్తి దూకుతున్న నీటి ప్రవాహం చూపరులను ఆకట్టుకుంటోంది. ఈ డ్యాం వద్ద ఆహ్లాదకరమైన వాతావరణం ఉండడంతో పిక్నిక్ స్పాట్‌లా మారింది. చేపలు పట్టుకుంటూ, సెల్ఫీలు దిగుతూ జనం సందడి చేస్తున్నారు.

- రేణిగుంట, ఆంధ్రజ్యోతి






హెడ్ పదవి నుంచి ప్రొఫెసర్ చెంగయ్య తొలగింపు

తిరుపతి (విశ్వవిద్యాలయాలు) డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఎస్వీ యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ ట్రిపుల్ ఈ హెడ్ పదవి నుంచి ప్రొఫెసర్ చెంగయ్యను రాజ్ భవన్ ఆదేశాల మేరకు తొలగించారు. ఓ మహిళపై వేధింపులు, మతప్రచారం ఆరోపణలపై నియమించిన విచారణ కమిటీలు నివేదికలు సమర్పించినట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో హెడ్ పదవి నుంచి ఆయన్ను తొలగించారు. ప్రిన్సిపాల్ శ్రీనివాసులుకు ఇన్‌చార్జి హెడ్‌గా బాధ్యతలు అప్పగించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూస్తానని ప్రొఫెసర్ చెంగయ్యను హామీ ఇవ్వాలని వర్సిటీ కోరింది.

ఘనంగా ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవం



దివంగత ఎన్టీఆర్‌కు నివాళి అర్పిస్తున్న ఫిల్మ్‌ఛాంబర్ ప్రతినిధులు

తిరుపతి అర్బన్, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): దివంగత నందమూరి తారకరామారావు సినీ రంగప్రవేశం చేసి 75సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఏపీ ఫిలిమ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ తిరుపతి శాఖ ఆధ్వర్యంలో వజ్రోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం స్థానిక ఎయిర్‌బైపాస్‌రోడ్డులోని కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటాన్ని ఏర్పాటుచేసి నివాళి అర్పించారు. ఆయన నటించిన తొలిచిత్రం మనదేశం బ్యానర్‌ను ప్రదర్శించి ఆ సినిమా జ్ఞాపకాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, అన్నమయ్య జిల్లాల కన్వీనర్స్ రవిచంద్రారెడ్డి, నక్కా రాజేంద్రప్రసాద్, గుండాల గోపీనాథ్‌రెడ్డి, సుబ్రహ్మణ్యంయాదవ్, మణి, కుమార్, రాజగోపాల్, గుర్రప్ప, కడివేటి మునిరత్నం, రేవతి, అభిమాన కళాకారులు పాల్గొన్నారు.

అలరించిన ఘంటసాల సంగీత విభావరి



తిరుపతి (విశ్వవిద్యాలయాలు) డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): అయినదేమో అయినది.. ప్రియా.. అంటూ సాగిన రెండో రోజు ఘంటసాల సంగీత విభావరి అందరినీ ఆకట్టుకుంది. టీటీడీ సహకారంతో తిరుపతి ఫిల్మ్ సొసైటీ మహతిలో శనివారం 'మనసు పరిమళించెనే' పేరుతో సంగీత విభావరి చేపట్టింది. ఇందులో ఘంటసాల పాటలను కళాకారులు ఆలపించి అలరించారు. ఘంటసాల జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో టీటీడీ పాలకమండలి సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి అతిథిగా పాల్గొని మాట్లాడారు. మహతి తరహాలో తిరుపతిలో అన్నమయ్య కళాక్షేత్రం పేరుతో మరో ఆడిటోరియం నిర్మాణాన్ని చేపట్టాలని భావిస్తున్నట్టు తెలిపారు. ఇందుకు అవసరమైన సన్నాహాలు చేస్తున్నట్టు చెప్పారు. టీడీపీ నాయకుడు నరసింహయాదవ్ మాట్లాడుతూ ఘంటసాల పాటలు నేటికీ సజీవంగా ఉన్నాయన్నారు. పారిశ్రామికవేత్త పీసీ రాయలు మాట్లాడుతూ సంగీతం మానసిక ఒత్తిడిని మాయం చేస్తుందన్నారు. బరోడా బ్యాంకు చీఫ్ మేనేజర్ మునిశేఖర్ మాట్లాడుతూ ఈ తరానికి ఘంటసాల పాటలను వినిపిస్తుండటం గొప్ప విషయమన్నారు. గుల్జార్, శాంతావాణి వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. అనంతరం కళాకారులను నిర్వాహకులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఫిలిం సొసైటీ చైర్మన్ వేణుగోపాలరెడ్డి, అధ్యక్షులు వైఎస్ బాబు, కార్యదర్శి శేషగిరిరావు, కోశాధికారి ప్రసాదరావు, ఉపాధ్యక్షులు బుజ్జిబాబునాయుడు, సుబ్రమణ్యం, భాస్కర్, అనసూయ, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

రాజేశ్వరిమూర్తి కృషి చిరస్మరణీయం

సంతాప సభలో వక్తలు - పద్మావతి కళాశాలలో విగ్రహ ఏర్పాటుకు తీర్మానం




రాజేశ్వరిమూర్తికి నివాళి అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే సుగుణ - కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు

తిరుపతి (విశ్వవిద్యాలయాలు) డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): పద్మావతి కాలేజీ అభివృద్ధికి ఎంతో కృషి చేసిన రాజేశ్వరిమూర్తి కృషి చిరస్మరణీయమైనదని పలువురు వక్తలు కొనియాడారు. 104 ఏళ్ల వయసులో అనారోగ్యంతో మృతిచెందిన పద్మావతి కళాశాల వ్యవస్థాపక ప్రిన్సిపాల్ రాజేశ్వరిమూర్తి సంతాప సభ శనివారం ఆ కళాశాలలో నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, విశ్రాంత ప్రిన్సిపాల్ స్వరాజ్యలక్ష్మి, పద్మావతి డిగ్రీ, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాళ్లు భద్రమణి, భువనేశ్వరీదేవి, టీటీడీ పీఆర్వో నీలిమ, విశ్రాంత తెలుగు లెక్చరర్ డాక్టర్ డీఎం ప్రేమావతి తదితరులు మాట్లాడారు. 30 మంది విద్యార్థులతో ఆరంభమైన కళాశాలకు భూ సేకరణ నుంచీ అన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడంలో ఆమె కృషి చారిత్రాత్మకమైనదని తెలిపారు. అప్పట్లోనే అమెరికాకు వెళ్లి భవన నిర్మాణాల నమూనా పరిశీలించి వచ్చారని అన్నారు. కళాశాల, హాస్టల్, లైబ్రరీ భవనాల ఏర్పాటులో కీలక పాత్ర పోషించారని కీర్తించారు. కొలంబియా యూనివర్సిటీలోనూ పరిశోధనలు చేశారని తెలిపారు. యూఎస్ఏలోనూ విద్యారంగంలో కృషిచేసి అత్యున్నత గౌరవాన్ని పొందారని గుర్తుచేశారు. రాజేశ్వరిమూర్తి కృషికి గుర్తుగా కళాశాల ప్రాంగణంలో విగ్రహం ఏర్పాటు చేయాలని తీర్మానించారు. ఇందుకు టీటీడీ నుంచీ అనుమతి తీసుకోవాలని నిర్ణయించారు. విగ్రహ ఏర్పాటుకు పూర్వ విద్యార్థుల నుంచి విరాళాలను సేకరించాలని భావిస్తూ ఉన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, పూర్వ, ప్రస్తుత విద్యార్థులు పాల్గొన్నారు.

కిరణ్‌రాయల్ మాటలు హాస్యాస్పదం

- టౌన్‌బ్యాంకు వైస్ చైర్మన్ వాసుదేవయాదవ్


తిరుపతి (జీవకోన), డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): జనసేన నేత కిరణ్‌రాయల్ వైసీపీ నేతలపై చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని టౌన్‌బ్యాంకు వైస్ చైర్మన్ వాసుదేవయాదవ్ అన్నారు. శనివారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఐదేళ్లలో వైసీపీ నాయకులు వైకుంఠ ద్వారా దర్శనాల టిక్కెట్లను అమ్ముకున్నారంటూ విమర్శలు చేయడం సమంజసం కాదన్నారు. ప్రస్తుత పాలకమండలి తిరుపతి వాసులకు గతంలో వైసీపీ కల్పించిన విధంగా వైకుంఠ ద్వార దర్శనాన్ని కల్పించాలని కోరారు. లేనిపక్షంలో ప్రజలు పక్షాన నిలబడి పోరాటం చేస్తామన్నారు. వైసీపీ నేతలు పసుపు లేటి సురేష్, అమర్ నాథ్‌రెడ్డి మాకం చంద్రయ్య, అనిల్, ఎస్వీయూ విద్యార్థి విభాగం నాయకులు ప్రేమ్, ముని పాల్గొన్నారు.

రుయా ఈఎన్‌టీ విభాగంలో మూడు నెలల రికార్డుల పరిశీలన

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

తిరుపతి (వైద్యం), డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఆస్పత్రికి వచ్చే రోగులకు వైద్యసేవలు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని అలాగే ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్లాలని సూచించినా అటువంటి వాటిపై విచారించి బాధితుల ఫిర్యాదు మేరకు చర్యలు చేపడతామని రుయా సూపరింటెండెంట్ రవిప్రభ హెచ్చరించారు. ఆస్పత్రిలో ఈఎన్‌టీ విభాగంలో వైద్యుల నిర్లక్ష్యంపై ఆంధ్రజ్యోతిలో 'రుయాలో ఈఎన్‌టీ సేవలు మృగ్యం' శీర్షికన శనివారం కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. దీనిపై సూపరింటెండెంట్ రవిప్రభ స్పందిస్తూ ఈఎన్‌టీ విభాగంలో మూడు నెలలుగా రోగులకు అందించిన వైద్య సేవలకు సంబంధించిన రికార్డులు తీసుకురావాలని ఈఎన్‌టీ విభాగాధిపతి శ్రీనివాసులను ఆదేశించారు. దీంతో అన్నీ రికార్డులను ఆయన తీసుకువెళ్లడంతో వాటిని క్షున్నంగా పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు, వైద్యుల పనితీరుపై ఆయన సిబ్బందిని, రోగులకు అడిగి తెలుసుకున్నారు. వైద్యుల నుంచి సిబ్బంది వరకు ప్రతీ ఒక్కరూ తప్పక సమయ పాలన పాటించాలని రోగులు ఇబ్బందులు పడేలా వ్యవహరిస్తే చర్యలు తప్పవని ఆయన వారిని హెచ్చరించారు.

రామచంద్ర వినతిని టీటీడీ స్వీకరించాలి



తిరుపతి (జీవకోన), డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): బీసీవై పార్టీ అధ్యక్షుడు రామచంద్రయాదవ్ టీటీడీకి చేసిన విజ్ఞప్తిని పాలకమండలి, అధికారులు స్వీకరించాలని యాదవ సంఘం నాయకుడు, శ్రీవారి భక్తుడు శ్రీనుయాదవ్ అన్నారు. శనివారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. టీటీడీ డెయిరీ ఏర్పాటు చేస్తే వెయ్యి గోవులను స్వచ్ఛందంగా అందేజేస్తానని లక్ష గోవుల సేకరణకు కృషిచేస్తానని రామచంద్రయాదవ్ తెలిపారని గుర్తుచేశారు. లక్ష గోవులను ఒకే చోట ఏర్పాటు చేయలేని పరిస్థితిలో ఒక్కో జిల్లాలో 5వేల గోవులతో డెయిరీ ఏర్పాటు చేస్తే 22 ఎకరాల స్థలాన్ని టీటీడీకి రాసిస్తానని ప్రకటించారని వివరించారు. దీనిపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, టీటీడీ చైర్మన్‌లు మంచి నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రమణయాదవ్, అక్కిపల్లి ఈశ్వర్, విక్రమ్, గోపిరెడ్డి, ప్రశాంత్, జయంత్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.










తెలిమంచు కరిగింది.. తలుపు తీయవా ప్రభూ!

మంచు మబ్బుల గూటిలో ఎర్రనయ్య ఒదిగి కూర్చుంటాడు. రెక్కలు విప్పని పిట్ట ఎండ సెగ కోసం ఎదురు చూస్తుంది. తెల్లవారినా దృశ్యం మసకబారే కనిపిస్తుంది. ఎండ చురుకు తగలదు. పువ్వూ ఆకూ చెట్టూ సమస్తమూ తడికి ముడుచుకుంటాయి. రాత్రి కురిసిన మంచు ముత్యాలు సాలెగూటిమీద వాలి తళుకుమంటాయి. ఉండి ఉండీ ఒక జల్లు చినుకులు చిలకరిస్తుంది. చెట్టునుంచి రాలిన పూలు బాటను పరిమళభరితం చేస్తాయి. పచ్చని ఒడిలోంచి గోపురం తొంగి చూస్తుంది. సూర్యభగవానుడికి చేతులు జోడించి గరుడుడు వెచ్చదనాన్ని వేడుకుంటాడు. ఎటు చూసినా మంచు తెరల మనోహర సౌందర్యం కనువిందు చేస్తుంది. తిరుపతి పరిసరాల్లోని ఈ మంచు అందాలను కెమెరాలోకెక్కించి అందిస్తున్నారు ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్.





31 కంపార్ట్‌మెంట్లలో భక్తులు

తిరుమల వేంకటేశ్వరస్వామి దర్శనానికి 16 గంటల సమయం పడుతోంది. శనివారం సాయంత్రం 5 గంటల వరకు ఉన్న సమాచారం మేరకు వైకుంఠం క్యూకాంప్లెక్స్2లో 31 కంపార్టుమెంట్లలో సర్వదర్శన భక్తులూ, నారాయణగిరిలో 4 షెడ్లలో సర్వదర్శన భక్తులు.. వైకుంఠం క్యూకాంప్లెక్స్1లో 6 కంపార్టుమెంట్లలో టైంస్లాట్ భక్తులు వేచి ఉన్నారు.

శుక్రవారం నాటి హుండీ ఆదాయం: రూ.3.77 కోట్లు

శ్రీవారిని దర్శించుకున్న భక్తులు: 63,722

తలనీలాలు సమర్పించినవారు : 22,225






SUNDAY SPECIAL

జయహో... సిద్ధవరం

నేలను తాకుతూవుండే పూరిగుడిసెలు.. ఒంటిమీద గోచి, చెరువుల్లో చేపల వేట, పొలాల్లో ఎలుకలు పట్టడం, మామిడి తోటల్లో కాపలా ఉండడం.. కార్యాల పేరుతో తాగడం.. ఒళ్లు తెలియకుండా దుబ్బుంకు వాయిస్తూ ఆడడం.. మాట మాటకూ తుళ్లిపడి నవ్వడం.. యానాదిపాళెం అనగానే గుర్తొచ్చే దృశ్యాలు ఇవి. మహా సిగ్గరులైన వీరు మైదాన ప్రాంత జనాలతో పెద్దగా కలవరు. మంచితనం, అమాయకత్వం మూర్తీభవించిన గిరిజనం వీరు. తరాలు గడిచినా వీరి జీవన విధానంలో స్వల్ప మార్పులే వచ్చాయి. వీరి జీవితానికి అద్దంపట్టే కథలు కరుణకుమార రాశారు. వీరి అభ్యున్నతి కోసం వెన్నెలకంటి రాఘవయ్య కలలు కన్నారు. కృషి చేశారు. ఆయన గతించిపోయినా.. ఆయన కన్న కలలు ఇప్పుడు నిజం అవుతున్నాయనేందుకు సాక్ష్యం కోట మండలంలోని సిద్ధవరం ఎస్టీకాలనీ. మిద్దెలు.. పేడ కళ్లాపి చల్లి ముగ్గులు దిద్దిన వాకిళ్లు.. అరటి, చింత చెట్లున్న పెరళ్లు.. విరబూసిన పూలమొక్కలు.. చదువుల లోగిలిగా మారిన ఆ పల్లె.. వెనుకబాటుతనంపై విజయం సాధించి.. అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది.

వెన్నెలకంటి కలలు నిజం చేసిన గిరిజనపాళెం

వేటను వదిలి ఉద్యోగాల బాట

ప్రభుత్వ బడుల చదువులతోనే సాధించిన పల్లె

కథనం

కోట, ఆంధ్రజ్యోతి

ఆ పల్లెపేరు సిద్ధవరం. తిరుపతి జిల్లా కోట మండలంలో ఉన్న పల్లె అది. అన్ని ఊళ్లలో లాగే ఆ ఊరి చివరా 70 కుటుంబాల గిరిజన కాలనీ ఉంది. చెరువుల్లో, బకింగ్‌హామ్ కెనాల్‌లో చేపలు పట్టుకుని అమ్ముకోవడం వాళ్ల జీవనాధారం. తరాలుగా సాగుతున్న ఈ సంప్రదాయానికి సిద్ధవరం గిరిజన కాలనీ స్వస్తి చెప్పింది. ఒకరొకరుగా చదువుకోవడం మొదలుపెట్టారు. సాధారణంగా టెన్త్ లోపలే వీరు బడికి బై చెప్పేస్తారు. చేపల వేట, పొలాల్లో కూలి పనులు, ఆటలు, సినిమాలు.. వీటితోనే జీవితం గడిపేసే వీరు కాలేజీ మెట్లెక్కుతున్నారు. అవకాశాలను అందుకుంటున్నారు. దీంతో ఈ చిన్న కాలనీలో 20 మంది ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్నారు. ఈ కాలనీకి చెందిన తుపాకుల అశోక్, రాజమండ్రిలోని నన్నయ్య యూనివర్సిటీ కాలేజీ ప్రిన్సిపాల్‌గా ఉన్నారు. ముగ్గురు ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పిల్లలకు చదువులు చెబుతున్నారు. ఒక అంగన్‌వాడీ టీచర్ ఉన్నారు. ఒకరు ఏఎన్‌ఎంగా, ఒకరు ఆర్టీసీ కండెక్టర్‌గా, నలుగురు సచివాలయ ఉద్యోగులుగా పనిచేస్తున్నారు. ఒక ఐసీడీఎస్ సూపర్ వైజర్, ఇద్దరు ఆఫీసు సబార్డినేట్‌లు, ఒక మహిళా కానిస్టేబుల్, ఒక రికార్డు అసిస్టెంట్, ఒక జూనియర్ అసిస్టెంట్, ఒక జూనియర్ ఆడిటర్‌గా కూడా ఈ గిరిజన కాలనీ బిడ్డలు కుదురుకున్నారు. సిద్ధవరం గిరిజనకాలనీ నుంచి ఇద్దరు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లున్నారు. నలుగురు పోస్టుగ్రాడ్యుయేషన్ చేశారు. ఆరుగురు డిగ్రీ పాసయ్యారు. విశేషం ఏమిటంటే.. వీరంతా ప్రభుత్వ బడులు, కాలేజీల్లోనే చదువుకుని ఉద్యోగాలు సాధించినవారు కావడం.

చదువుకున్న తర్వాత సమాజంలో తమకు లభిస్తున్న గౌరవం, ఆదరణ చూసి గిరిజన కాలనీలోని అన్ని కుటుంబాలవారూ సంప్రదాయ పనులకు స్వస్తి చెప్పి బడిబాట పడుతున్నారు. తమ పిల్లలను బడికి పంపుతున్నారు. చదువుకుని వివిధ కొలువుల్లో ఉన్న ఈ కాలనీవాసులు మిగిలిన వారిని కూడా చదువుల దిశగా ప్రోత్సహిస్తున్నారు. వారికి అండాదండా అందిస్తున్నారు.

చదువులే మా బతుకులు మార్చాయి

మా మాదిరిగా బిడ్డలు ఉండకూడదనుకున్నాం. కూలినాలి చేసుకుంటూనే బడికి పంపాం. చదువుకున్నారు. ఒకరు టీచరయ్యారు. ఇంకొకరికి గవర్నమెంటు నౌకరీలో కుదురుకున్నారు. ఒకప్పుడు పిడికెడు మెతుకులకోసం చెరువుల వెంటా, కయ్యల వెంటా తిరుగులాడిన మేము, మా బిడ్డల చదువుల పుణ్యం వల్ల నలుగురికి పెట్టగలుగుతున్నాం.

- కాటి శాంతమ్మ, సిద్ధవరం



అమ్మ పెట్టిన చదువు భిక్ష ఇది

అమ్మానాన్నల కష్టాన్ని చూస్తూ పెరిగాను. కష్టపడి చదివాను. మంచి మార్కులే సాధించా. నాలాగా ఎందరినో తయారు చేయగల ఉద్యోగం వచ్చింది. సమాజంలో నాకు గౌరవ మర్యాదలు దక్కింది నా చదువు వల్లనే. నా మూలాలు ఎన్నటికీ మరవలేదు. మావాళ్లను చదువువైపు ప్రోత్సహిస్తున్నా.

- తుపాకుల అశోక్, ప్రిన్సిపాల్, ఆదికవి నన్నయ్య యూనివర్శిటీ



"ఇప్పటికీ ఆహార సేకరణ దశలోనే ఎక్కువగా ఆధారపడిన గిరిజన జాతి జనం వారు. ఉమ్మడి నెల్లూరు, చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల్లో అడవి అంచు పల్లెల్లోనే వీరి ఆవాసం. సముద్రతీర ప్రాంతాల్లో చేపల వేట వీరి ప్రధాన వృత్తి. చేపల వేటకు వీరు చెరువులు, గుంటలు, పులికాట్ సరస్సుకే పరిమితం అవుతారు. మత్స్యకారుల్లా సముద్రం మీదకు వెళ్లరు. పట్టణ జీవితాన్ని ఇష్టపడరు. ప్రకృతికి దగ్గరగానే జీవిస్తారు. చదువు ఆలోచన ఉండదు. ఉద్యోగాల కోసం ప్రయత్నించరు. ఎస్టీ జాబితాలో ఉన్నా తమ కోసం ఉన్న పథకాల గురించిన అవగాహన కూడా లేని ఈ గిరిజన కాలనీలు తరాలుగా ఇప్పటికీ ఇలాగే ఉన్నాయి. ఈ మంకు సంప్రదాయాన్ని బద్దలు కొట్టింది సిద్ధవరం ఎస్టీ కాలనీ "

ఫోర్జరీ సంతకంతో రూ.88 వేలు డ్రా

● జూపార్కు అవుట్ సోర్సింగ్ ఉద్యోగిపై కేసు నమోదు

తిరుపతి(నేరవిభాగం), డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఫోర్జరీ సంతకంతో డబ్బు డ్రా చేసిన తిరుపతి ఎస్వీ జూపార్కు అవుట్ సోర్సింగ్ ఉద్యోగిపై తిరుపతి రూరల్ పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. రూరల్ సీఐ చిన్నగోవిందు వివరాల మేరకు.. జూ పార్కులోని క్యాంటీన్లలో ఈ ఏడాది ఏప్రిల్, మే నెలల్లో కాంట్రాక్టర్ హరినాథ్ ద్వారా ఎలక్ట్రిక్ పనులు చేయించారు. అప్పట్లో అసిస్టెంట్ క్యూరేటర్‌గా ఉన్న మాధవి ఆధ్వర్యంలో ఈ పనులు చేపట్టారు. ఆ తర్వాత ఆమె బదిలీపై వెళ్లిపోయారు. దీన్ని అవకాశంగా చేసుకున్న అవుట్ సోర్సింగ్ ఫీల్డ్ ఇంజనీరు రవితేజ ఆమె సంతకాన్ని ఫోర్జరీ చేసి, రూ.88,317ను కాంట్రాక్టర్ హరినాథ్‌కు మంజూరు చేయించాడు. ప్రస్తుత అసిస్టెంట్ క్యూరేటర్ జగదీష్ చంద్రప్రసాద్‌కు అనుమానం రావడంతో విచారణ చేపట్టారు. సంతకం ఫోర్జరీ చేసినట్లు నిర్ధారించి ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లి రవితేజను విధుల నుంచి తప్పించారు. ఫారెస్టు అసిస్టెంట్ కన్జర్వేటర్ నాగభూషణం ఫిర్యాదు మేరకు రవితేజపై ఐపీసీ సెక్షన్ 406, 465(ఫోర్జరీ) మరియు 471 కింద రూరల్ ఎస్‌ఐ రామకృష్ణ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీకాళహస్తిలో వైసీపీ హైడ్రామా

అధికారులపై రెచ్చిపోయిన మాజీ ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి




ఎక్సకవేటర్‌కు అడ్డుగా కూర్చున్న చెంచురెడ్డి - దుర్భాషలాడుతున్న మధుసూదన్‌రెడ్డి

శ్రీకాళహస్తి, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): శ్రీకాళహస్తిలో శనివారం వైసీపీ హైడ్రామా సృష్టించింది. మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అధికారులపై బూతుపురాణంతో చెలరేగిపోయారు. ముక్కంటి ఆలయ సమీపంలోని స్వర్ణముఖి నది కరకట్టకు ఆనుకుని మాజీ ఎమ్మెల్యే చెంచురెడ్డి అల్లుడు శేఖర్‌రెడ్డికి కొంత స్థలం ఉంది. కొన్ని సంవత్సరాల క్రితం ఆయన రివర్‌వ్యూ రిసార్ట్ పేరుతో అక్కడ ప్రైవేటు అతిథిగృహాన్ని నిర్మించుకున్నారు. స్వర్ణముఖి నది కరకట్టను రిసార్ట్‌కు రహదారిగా కొనసాగిస్తున్నారు. మూడేళ్ల క్రితం స్వర్ణముఖి నది కరకట్ట సుందరీకరణ పేరుతో రిసార్ట్ వద్ద మాజీ ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి ఫ్లడ్‌వాల్, దానిపై విస్తారమైన కరకట్ట చేపట్టారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు రానున్న సందర్భంగా పడమర వైపు కరకట్ట నుంచి వాహనాలు మళ్లించడంతో పాటు కరకట్టకు ఆనుకుని బఫర్‌జోన్‌లో ఉన్న నిర్మాణాలను తొలగించాలని అధికారులు ప్రతిపాదించారు. రివర్ వ్యూ రిసార్ట్ ప్రహరీ కొంతభాగం స్వాగత ఆర్చీ కరకట్టకు ఆనుకుని ఉన్నాయి. వీటిని కూల్చివేసేందుకు ఆర్డీవో భానుప్రకాష్‌రెడ్డి, మున్సిపల్ అధికారులు, పోలీసులు ఎక్స్‌కవేటర్‌తో అక్కడికి చేరుకున్నారు. విషయం తెలుసుకున్న మధుసూదన్‌రెడ్డి వైసీపీ నాయకులతో అక్కడికి చేరుకుని అధికారులపై బూతు పదజాలంతో నిప్పులు చెరిగాడు. ఎక్సకవేటర్ ముందు ఉన్న బకెట్‌పై బైఠాయించి తాను ఇక్కడే చచ్చిపోతానంటూ డ్రామాకు తెరతీశాడు. పత్రికల్లో రాయలేని భాషతో విరుచుకుపడ్డారు. ఆ వీడియో వైరల్ కావడంతో కాసేపటికి రిసార్ట్ లోపల గదిలోకి వెళ్లిపోయారు. మాజీ ఎమ్మెల్యే చెంచురెడ్డి కుటుంబ సభ్యులతో అడ్డంగా బైఠాయించారు. నోటీసు, ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఇలా కక్షసాధింపు చర్యలకు ఎందుకు పాల్పడుతున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం, తిరుపతి మాజీ ఎమ్మెల్యే కరుణాకరరెడ్డి, ముక్కంటి ఆలయ పాలకమండలి మాజీ చైర్మన్ అంజూరు శ్రీనివాసులు, వైసీపీ శ్రేణులు పెద్దఎత్తున అక్కడికి చేరుకున్నారు. కరకట్టకు ఇరువైపులా ఎన్నో భారీ నిర్మాణాలు ఉన్నా వాటిని ఎందుకు తొలగించడంలేదని ప్రశ్నించారు. సుమారు 4గంటల పాటు అధికారులు, వైసీపీ నేతల మధ్య వాగ్వాదం జరిగింది. ఆర్డీవో రవిశంకర్‌రెడ్డి మాట్లాడుతూ కరకట్టకు ఆనుకుని మరీ ముందు భాగానికి చొరబడ్డ స్వల్ప నిర్మాణాన్ని మాత్రమే తాము తొలగించబోతున్నామని, ఇలా అధికారులను దుర్భాషలాడటం, విధులకు ఆటంకం కలిగించడం సబబు కాదని అన్నారు. అసలు ఈ స్థలానికి ల్యాండ్ కన్వర్షన్ కాలేదని, భవన నిర్మాణానికి కనీస అనుమతులు కూడా తీసుకోలేదన్నారు. రెండు వారాలు గడువు ఇస్తే తామే తొలగిస్తామని భవన యజమాని విజ్ఞప్తి చేశారు. అందుకు ఆర్డీవో ససేమిరా అన్నారు. భోజన విరామం తర్వాత అధికారులు మళ్లీ యంత్రంతో అక్కడికి చేరుకుని ఆర్చీని కూల్చివేశారు. గడువు అడిగినప్పటికీ అధికారులు దౌర్జన్యంగా కూల్చివేశారంటూ భవన యజమాని ఆవేదన వ్యక్తం చేశారు.

రేణిగుంట రైల్వే స్టేషన్‌కు ఇంధన పరిరక్షణ అవార్డు



అవార్డును అందుకుంటున్న డీఆర్‌ఎం విజయ కుమార్

తిరుపతి(ఆటోనగర్), డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): గుంతకల్లు రైల్వే డివిజన్‌కు రెండు జాతీయ ఇంధన పరిరక్షణ పురస్కారాలు లభించాయి. భారత ప్రభుత్వ విద్యుత్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జాతీయ ఇంధన పరిరక్షణ అవార్డుల ప్రదాన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. గుంతకల్లు రైల్వే ఆసుపత్రికి, రేణిగుంట రైల్వే స్టేషన్‌కు ఇంధన పరిరక్షణలో ప్రథమ బహుమతి లభించింది. ఢిల్లీలో నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవంలో ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్ నుంచి డివిజన్ అవార్డులను డీఆర్‌ఎం విజయకుమార్ స్వీకరించారు. గుంతకల్లు రైల్వే ఆసుపత్రిలో గ్రిడ్, జనరేటర్ల ద్వారా ఉత్పత్తి చేసిన విద్యుత్తు కారణంగా 2021-22లో 2.27 లక్షల యూనిట్ల కొనుగోలు విద్యుత్ వినియోగాన్ని 2022-23 సంవత్సరంలో 1.85 లక్షల యూనిట్లకు, 2024-25 నాటికి 0.96 లక్షల యూనిట్లకు తగ్గించారు. రేణిగుంట రైల్వే స్టేషన్‌లో ఇలాగే 7.17 లక్షల యూనిట్ల వినియోగం నుంచి 2.73 లక్షల యూనిట్లకు కొనుగోలు విద్యుత్ వినియోగాన్ని తగ్గించారు. ఈ కారణంగా డివిజన్‌కు జాతీయ ఇంధన పరిరక్షణ అవార్డులు లభించాయి.

వినియోగదారులకు సత్వర సేవలందించాలి

తిరుపతి(సెంట్రల్)డిసెంబరు14(ఆంధ్రజ్యోతి): విద్యుత్ వినియోగదారులకు సత్వర సేవలందించాలని ఏపీఈఆర్‌సీ చైర్మన్ ఠాకూర్ రామసింగ్ అధికారులను ఆదేశించారు. తిరుపతి పర్యటలో భాగంగా శనివారం అధికారులతో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు అసౌకర్యం కలిగినట్లు ఫిర్యాదులు వస్తే జరిమానా తప్పదని హెచ్చరించారు. ట్రాన్స్‌ఫార్మర్లు, మీటర్లు విఫలమైతే వెంటనే మార్చాలని ఆదేశించారు. అవసరమైన ప్రాంతాల్లో నూతన విద్యుత్ సబ్ స్టేషన్లు నిర్మించాలన్నారు. ఇందుకోసం స్థలాలు సేకరించాలన్నారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను వెంటనే మంజూరు చేయాలని సూచించారు. అవసరమైన విద్యుత్ వైర్లను నిబంధనల మేరకు కొనుగోలు చేయాలన్నారు. విద్యుత్ బకాయిలు వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రస్తుతం నిర్మిస్తున్న సబ్‌స్టేషన్ల నిర్మాణాలను త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ సమీక్షలో జీఎం వరకుమార్, ఎస్ఈలు పి.సురేంద్రనాయుడు, ఇస్మాయిల్, ఓఎస్‌డి మునిశంకరయ్య, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ శ్రీనివాసులు, ఈఈలు వాసవీలత, పి.రవికుమార్, పి.బాలాజీ వి.చంద్రశేఖర్ రావు, వాసురెడ్డి, డీఈఈలు భాస్కర్‌నాయుడు, జయప్రకాష్, ఏఈలు శ్రీనివాసులు, గణపతి, ట్రాన్స్‌కో అధికారులు పాల్గొన్నారు.

28న డయల్ యువర్ టీటీడీ ఈవో

తిరుమల, డిసెంబరు14(ఆంధ్రజ్యోతి): టీటీడీ డయల్ యువర్ ఈవో కార్యక్రమం ఈ నెల 28న ఉంటుంది. తిరుమల అన్నమయ్య భవనంలో ఉదయం 9 నుంచి 10 గంటల మధ్య ఈకార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. భక్తులు తమ సందేహాలు, సూచనలు, ఫిర్యాదుల గురించి టీటీడీ ఈవో శ్యామలరావుతో నేరుగా ఫోన్‌లో మాట్లాడవచ్చు. భక్తులు ఫోన్ చేయాల్సిన నెంబర్: 0877 2263261


ఫోర్జరీ కేసులో హైకోర్టు న్యాయవాది అరెస్టు



శ్రీనివాస్

తిరుపతి(నేరవిభాగం), డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): బ్యాంకుకు ఫోర్జరీ డాక్యుమెంటు సమర్పించిన కేసులో హైకోర్టు న్యాయవాది తోట శ్రీనివాస్‌ను శనివారం తిరుపతి క్రైం పోలీసులు అరెస్టు చేశారు. క్రైం డీఎస్పీ రమణకుమార్ వివరాల మేరకు.. రేణిగుంట మండలం కరకంబాడీ వద్ద ఇళ్లు శుభ్రం చేసే మాప్‌లు తయారు చేసే ఫ్యాక్టరీ పెట్టడానికి ఐదుగురు బాలాజీ కాలనీలోని ఎస్‌బీఐ బ్యాంకుకు రుణం కోసం దరఖాస్తు చేశారు. అన్ని పత్రాలు పరిశీలించిన బ్యాంకు అధికారులు రూ.2.80 కోట్లు రుణం మంజూరు చేశారు. ఇందులో అవకతవకలు జరిగినట్లు గుర్తించిన బ్యాంకు ఉన్నతాధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టిన పోలీసులు రెండు నెలల క్రితం నలుగురు నిందితులను అరెస్టు చేసి, రిమాండ్‌కు పంపారు. ఈ వ్యవహారంలో చిలకలూరిపేట పురుషోత్తపట్నంలో కాపురముంటున్న హైకోర్టు న్యాయవాది, రాష్ట్ర కాపునాడు సేవాసమితి జాతీయ ప్రధాన కార్యదర్శి తోట శ్రీనివాస్ ఫోర్జరీ డాక్యుమెంట్లు సృష్టించినట్లు గుర్తించి అక్కడ అరెస్టు చేసి, తిరుపతికి తీసుకొచ్చారు. రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ రమణకుమార్ చెప్పారు.

రేణిగుంట రైల్వే స్టేషన్‌లో అన్యమత ప్రచారం



తిరుపతి(సెంట్రల్)డిసెంబరు14(ఆంధ్రజ్యోతి): రేణిగుంట రైల్వే స్టేషన్‌లో ప్రధాన మైన ప్రదేశాల్లో గుర్తు తెలియని వ్యక్తులు శిలువ బొమ్మలు వేసి అన్యమత ప్రచారం చేశారు. రైల్వే స్టేషన్‌లో అధికారుల అనుమతులు లేకుండా ఎవరూ ప్రచారం చేయకూడదన్న నిబంధనలు వున్నాయి. రెండు రోజులుగా స్టేషన్‌లో ఉన్న నోటీస్ బోర్డు, ఇతర ప్రదేశాల్లో శిలువ బొమ్మలు గీసి సంఖ్యలు వేసి ప్రచారం చేశారు.

పుత్తూరు వార్తలు

పాడిరైతులకు వెన్నుదన్నుగా సంగం డెయిరీ



సంగం శీతలీకరణ కేంద్రంలో వేడుకలు

పుత్తూరు, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): పాడిరైతులకు వెన్నుదన్నుగా నిలిచి జీవన ప్రమాణాలను సంగం డెయిరీ పెంచుతోందని ప్రాంతీయ మేనేజర్ డాక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. పుత్తూరుకు సమీపంలోని గొల్లపల్లి సంగం పాలశీతలీకరణ కేంద్రంలో శనివారం టీడీపీ ఎమ్మెల్యే, సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. రైతులకు గిట్టుబాటు ధరలతో పాటు పశు వైద్య ఉచిత శిబిరాల నిర్వహణ, రాయితీపై దాణా, పశుగ్రాస విత్తనాలు, మినరల్ మిక్చర్, బీమాను డెయిరీ అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ మోహన్‌బాబు, పాల సేకరణ ప్రతినిధులు, పాడిరైతులు పాల్గొన్నారు.

భాషా ప్రయుక్త రాష్ట్రాలకు ప్రేరణ పొట్టిశ్రీరాములు ఆమరణ దీక్ష



సమావేశంలో ప్రసంగిస్తున్న ప్రిన్సిపాల్ వీరయ్య

పుత్తూరు, డిసెంబరు14(ఆంధ్రజ్యోతి): దేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ప్రేరణ పొట్టి శ్రీరాములు ఆమరణ దీక్షేనని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ వీరయ్య అన్నారు. కళాశాలలో పొట్టి శ్రీరాములు వర్ధంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. పొట్టి శ్రీరాములు జీవితం - సందేశం అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నరసింహులు, సుజన, సావిత్రి, గాయత్రి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌కు విశేష స్పందన

- 514 కేసుల పరిష్కారం
- సెటిల్‌మెంట్ మొత్తం రూ.2.02 కోట్లు



కేసులను విచారిస్తున్న సీనియర్ సివిల్ జడ్జి ఎస్.సి.రాఘవేంద్ర

పుత్తూరు అర్బన్, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): పుత్తూరు కోర్టులో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్‌కు విశేష స్పందన లభించింది. మొత్తం 514 కేసులు పరిష్కారం కాగా, రూ.2.02 కోట్లతో సెటిల్‌మెంట్ జరిగింది. ఇందులో 33 సివిల్ కేసులు, 470 క్రిమినల్ కేసులు, 11 ప్రీ లిటిగేషన్ కేసులు పరిష్కారమయ్యాయి. సీనియర్ సివిల్ జడ్జి ఎస్.సి.రాఘవేంద్ర, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సి.జానకి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వి.గోపాలకృష్ణ ప్రిసైడింగ్ అధికారులుగా వ్యవహరించారు. న్యాయవాదులు సంజీవి, రాజేష్, దీపక్ బెంచ్ సభ్యులుగా బాధ్యతలు నిర్వర్తించారు. జాతీయ లోక్ అదాలత్ ప్రారంభోత్సవం సందర్భంగా న్యాయమూర్తి ఎస్.సి.రాఘవేంద్ర అవగాహన కల్పించారు. లోక్ అదాలత్ అంటే ప్రజాకోర్టు అని పేర్కొన్నారు. ఇరు వర్గాల కక్షిదారుల పరస్పర అంగీకారంతో కేసు పరిష్కరిస్తామన్నారు. ఇరు వర్గాలు ఒక మెట్టు దిగితే కలిగే ప్రయోజనాలను వివరించారు. జడ్జీల సూచనల మేరకు చాలా కేసులు పరిష్కారమయ్యాయి. ఈ క్రమంలో కోర్టు ఆవరణలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. జడ్జీలు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు.

సాగునీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవం



కందేరి వెంకట్రామనాయుడు - మురళీకృష్ణ - సోమశేఖర్‌రెడ్డి

వడమాలపేట, డిసెంబర్ 14(ఆంధ్ర జ్యోతి): సాగునీటి సంఘాలకు శనివారం ఎన్నికలు నిర్వహించగా అన్ని ఏకగ్రీవమయ్యాయి. పాది రేడు చెరువు సాగునీటి సంఘం అధ్యక్షుడిగా జయంతి, కదిరి మంగళానికి కందేరి వెంకట్రామనాయుడు, టీసీ అగ్రహారం చెరువుకు కృష్ణారెడ్డి, పిడతల కోన చెరువుకు సోమశేఖర్ రెడ్డి, పూడి చెరువుకు భారత్‌కుమార్, తిరుమణ్యం చెరువుకు సుబ్బారెడ్డి, కాయం చెరువుకు మధుసూదన రెడ్డి, కల్లూరు చెరువుకు రఘురామయ్య, తట్నేరి చెరువుకు మురళి, ఓబీఆర్ కండ్రిగ వెదళ్ల చెరువుకు రాధాకృష్ణ, పత్తిపుత్తూరు చెరువు సాగునీటి సంఘం అధ్యక్షుడిగా మురళీకృష్ణ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. టీడీపీ నాయకులు ధనంజయనాయుడు, మునిరత్నం, హేమావతి, దాము, పర్యవేక్షించారు.

కుంగిన చీమలవారి వంక కాజ్‌వే

రాకపోకలకు అంతరాయం



వడమాలపేట, డిసెంబర్ 14(ఆంధ్రజ్యోతి): వడమాలపేట వద్ద చీమలవారి వంక కాజ్‌వే వర్షాలకు ఇరవై అడుగుల మేర కుంగింది. దీంతో మూడు రోజులుగా రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. బస్సులు ఇతర వాహనాలు వడమాలపేట మీదుగా వెళ్లే అవకాశం లేక బైపాస్ రోడ్డు మీదుగా మళ్లించారు. దీంతో తిరుపతి నుంచి పుత్తూరుకు నగరి, సత్యవేడు, నగరి నుంచే వాహనాలు వడమాలపేటకు రాకుండా బైపాస్ మీదుగా వెళ్తున్నాయి. వడమాలపేట నుంచి ఆటోల్లో కదిరిమంగళం, పాదిరేడు క్రాస్ వద్దకు, కొంత మంది టోల్ ప్లాజాల వద్ద బస్సులు ఎక్కుతున్నారు. దీంతో స్థానికులు పట్టణాలకు వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నారు. ఆర్అండ్‌బీ ఏఈ అమర్నాథరెడ్డి కుంగిన కాజ్‌వేను పరిశీలించారు. తాత్కాలికంగా మరమ్మతులు చేసి వాహన రాకపోకలను పునరుద్ధరిస్తామని చెప్పారు.

'కమ్యూనిస్టు సంఘాల తీరు సరికాదు'

శ్రీకాళహస్తి, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): కమ్యూనిస్టు సంఘాల తీరు సరికాదని తిరుపతి జిల్లా ఆపస్ అధ్యక్షుడు నాగరాజు అన్నారు. చాగంటి కోటేశ్వరరావును సాంస్కృతిక సలహాదారుగా నియమించడంపై ప్రశ్నిస్తూ వివిధ కమ్యూనిస్టు సంఘాల తీరు సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను సన్మార్గంలో నడిపించేందుకు చాగంటిని నియమించారన్నారు. గతంలో 50మంది సలహాదారులను నియమించుకుని వ్యవస్థను ధ్వంసం అయినపుడు వీరు ఏంచేశారని ప్రశ్నించారు.

గూడూరు

సూళ్లూరుపేట/వెంకటగిరి

చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు



డిజిటల్ తరగతులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సునీల్‌కుమార్

గూడూరు, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ అన్నారు. శనివారం స్థానిక సరస్వతి శిశు మందిరం పాఠశాలలో ఎస్వీ రత్నం ఛారిటబుల్ ట్రస్టు దాతృత్వంతో డిజిటల్ తరగతులు నిర్వహణకు అవసరమైన ప్రొజెక్టర్, స్క్రీన్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులు చదివే పాఠశాలల్లో దాతలు ముందుకు వచ్చి మెరుగైన వసతులు కల్పించడం అభినందనీయమన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు మెరుగు పరుస్తూ పేదలను చదువుల్లో ప్రోత్సహించేలా నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడుతూ విద్యారంగానికి పెద్దపీట వేస్తున్నారని అన్నారు. పాఠశాలల్లో వసతులు మెరుగు పరిచేందుకు తన సొంత నిధులు కూడా అందజేస్తామన్నారు. దాతల దాతృత్వాన్ని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు చదువుల్లో రాణించి ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో శ్రీకంటి రామమోహన్ రావు, ఎల్లసిరి గోపాల్ రెడ్డి, కోడూరు మీరారెడ్డి, సనత్‌కుమార్ రెడ్డి, ధనంజయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు ఆహార పొట్లాల పంపిణీ

సూళ్లూరుపేట, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని వరద ముంపునకు గురైన వట్రపాలెం ప్రాంతవాసులకు టీడీపీ నేత, ప్రముఖ పారిశ్రామికవేత్త కొండేపాటి గంగాప్రసాద్ సహకారంతో శనివారం టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి తిరుమూరు సుధాకర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఆకుతోట రమేష్ ఆహార పొట్లాలు అందజేశారు.

స్వర్ణముఖి పోర్లుకట్టల పరిశీలన

కోట, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని దైవాల దిబ్బ, పుచ్చలపల్లి గ్రామాల్లో బలహీనంగా ఉన్న స్వర్ణముఖి పొర్లు కట్టలను శనివారం తహసీల్దారు జయజయరావు పరిశీలించారు. బలహీనపడ్డ కరకట్టలకు తాత్కాలిక మరమ్మతులు యుద్ధప్రాతిపదికన చేస్తామని తహసీల్దారు, నీటి పారుదలశాఖ అధికారులు తెలిపారు.

రైలు కింద పడి మహిళ దుర్మరణం



సబిత మృతదేహం

గూడూరు(అర్బన్), డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): నీటి కోసం దిగిన మహిళ తిరిగి రైలు ఎక్కే సమయంలో అదుపుతప్పి కింద పడి దుర్మరణ చెందింది. రైల్వే పోలీసుల కథనం ప్రకారం... హౌరా నుంచి యశ్వంత్‌పూర్‌కు వెళ్లే దొరంతో ఎక్స్‌ప్రెస్ శనివారం గూడూరు రైల్వేస్టేషన్ వద్ద నిదానంగా ప్రయాణించే సమయంలో ఒడిస్సాకు చెందిన ఓ మహిళ నీటి కోసం దిగింది. బాటిల్ తీసుకుని తిరిగి రైలు ఎక్కుతుండగా పట్టుతప్పి పట్టాలపై పడిపోయి అక్కడికక్కడే ప్రాణాలు ఒదిలింది. ఆధార్‌కార్డు ఆధారంగా ఒడిస్సాకు చెందిన సబితా ఆచార్య(53)గా గుర్తించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గూడూరు రైల్వే ఆస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు ప్రారంభించారు.

ఎన్‌బీకేఆర్ అధ్యాపకురాలికి డాక్టరేట్

కోట, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని విద్యానగర్ ఎన్‌బీకేఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న మునగల హరితకు డాక్టరేట్ లభించింది. ఫైనాన్షియల్ ఇంక్లూషన్ అండ్ ఉమెన్ ఎంపవర్‌మెంట్ అనే అంశం మీద పరిశోధనలు చేసి యోగివేమన విశ్వవిద్యాలయానికి పంపారు. ఆమె పరిశోధనలు ఉత్తమమైనవిగా ఎంపిక వడంతో డాక్టరేట్‌ను ప్రధానం చేశారు. శనివారం హరితను కళాశాల డైరెక్టర్ డాక్టర్ విజయ కుమార్‌రెడ్డి షీల్డులు, ప్రశంసాపత్రాలతో అభినందించారు.

అలరించిన ఘంటసాల సంగీత విభావరి

తిరుపతి (విశ్వవిద్యాలయాలు) డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): అయినదేమో అయినది.. ప్రియా.. అంటూ సాగిన రెండో రోజు ఘంటసాల సంగీత విభావరి అందరినీ ఆకట్టుకుంది. టీటీడీ సహకారంతో తిరుపతి ఫిల్మ్ సొసైటీ మహతిలో శనివారం 'మనసు పరిమళించెనే' పేరుతో సంగీత విభావరి చేపట్టింది. ఇందులో ఘంటసాల పాటలను కళాకారులు ఆలపించి అలరించారు. ఘంటసాల జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో టీటీడీ పాలకమండలి సభ్యుడు భాను ప్రకాష్‌రెడ్డి అతిథిగా పాల్గొని మాట్లాడారు. మహతి తరహాలో తిరుపతిలో అన్నమయ్య కళాక్షేత్రం పేరుతో మరో ఆడిటోరియం నిర్మాణాన్ని చేపట్టాలని భావిస్తున్నట్టు తెలిపారు. ఇందుకు అవసరమైన సన్నాహాలు చేస్తున్నట్టు చెప్పారు. టీడీపీ నాయకుడు నరసింహయాదవ్ మాట్లాడుతూ ఘంటసాల పాటలు నేటికీ సజీవంగా ఉన్నాయన్నారు. పారిశ్రామికవేత్త పీసీ రాయలు మాట్లాడుతూ సంగీతం మానసిక ఒత్తిడిని మాయం చేస్తుందన్నారు. బరోడా బ్యాంకు చీఫ్ మేనేజర్ మునిశేఖర్ మాట్లాడుతూ ఈ తరానికి ఘంటసాల పాటలను వినిపిస్తుండటం గొప్ప విషయమన్నారు. గుల్జార్, శాంతావాణి వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. కార్యక్రమంలో తిరుపతి ఫిలిం సొసైటీ ఛైర్మన్ వేణుగోపాలరెడ్డి, అధ్యక్షులు వైఎస్ బాబు, కార్యదర్శి శేషగిరిరావు, కోశాధికారి ప్రసాదరావు, ఉపాధ్యక్షులు బుజ్జిబాబునాయుడు పాల్గొన్నారు.

సాగునీటి సంఘాలన్నీ ఏకగ్రీవం



పెళ్లకూరు: కూటమి అభ్యర్థులతో టీడీపీ మండలాధ్యక్షుడు సంచి కృష్ణయ్య

గూడూరు(అర్బన్), చిల్లకూరు, వాకాడు, చిట్టమూరు, కోట, వెంకటగిరి టౌన్, బాలయ్యపల్లి, డక్కిలి, సూళ్లూరుపేట, నాయుడుపేట, పెళ్లకూరు, ఓజిలి, తడ, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): సాగునీటి సంఘాలు ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి. గూడూరు డివిజన్ లోని 175 నీటి సంఘాలకు శనివారం ఎన్నికలు జరపగా అన్ని చోట్ల టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులే విజయం సాధించారు. గూడూరు మండలంలోని 14కు 14 తన ఖాతాలో వేసుకుంది. అలాగే చిల్లకూరులో 22, వాకాడులో 19, చిట్టమూరులో 30, కోటలో 20 సంఘాలకు ఎన్నికలు నిర్వహించగా 19చోట్ల కూటమి మద్దతుదారులు ఏకగ్రీవంగా గెలుపొందారు. అల్లంపాడు సాగునీటి సంఘం అధ్యక్షుడిగా వైసీపీ మద్దతుదారు పోచారెడ్డి రాజారామిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా టీడీపీ నాయకుడు బల్లెం రమణయ్య ఏకగ్రీవంగా గెలుపొందారు. ఇక వెంకటగిరి నియోజకవర్గంలోని వెంకటగిరిలో 30, బాలయ్యపల్లిలో 22, డక్కిలిలో 18 స్థానాలనూ టీడీపీ అభ్యర్థులే కైవసం చేసుకున్నారు. అలాగే సూళ్లూరుపేట మండలంలో మొత్తం 20 సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించారు. వైసీపీ పోటీ నుంచి తప్పుకోవడంతో అధికార పార్టీ నేతలు 20 సంఘాలను ఏకగ్రీవంగా సొంతం చేసుకొన్నారు. నాయుడుపేట మండలంలోని 27, పెళ్లకూరు మండలంలోని 19, ఓజిలి మండలంలో 23, తడ మండలంలో 16 సాగునీటి సంఘాల్లో కూటమి అభ్యర్థులు ఏకగ్రీవంగా గెలిచారు. దొరవారిసత్రంలో 36 సాగునీటి సంఘాలకు 33 టీడీపీ మద్దతుదారులు ఏకగ్రీవంగా కైవసం చేసుకొన్నారు. కల్లూరుకండ్రిగలో మాజీ ఎంపీపీలు పిల్లి చెంగయ్య, ఇట్టగుంట రత్నయ్య పోటీ పడ్డారు. పోలింగ్ అనంతరం అధికారులు, ఫలితాలు ప్రకటించకుండానే బ్యాలెట్ బాక్సులతో వెళ్లిపోయారు. ఈ ఎన్నిక ఫలితాలను ఉన్నతాధికారులు ప్రకటిస్తారని పోలింగ్ అధికారి ఉమామహేశ్వరి తెలిపారు. ఇక పూలతోట, మేలుపాక సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణవాయిదా పడింది.

ప్రజాస్వామ్యబద్ధంగా సాగునీటి సంఘాల ఎన్నికలు: విజయశ్రీ



పెళ్లకూరు: చిల్లకూరు సాగునీటి సంఘు అధ్యక్షుడు రాజగోపాలరెడ్డికి ధృవీకరణపత్రం అందజేస్తున్న విజయశ్రీ

నాయుడుపేట టౌన్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): సూళ్లూరుపేట నియోజకవర్గంలో ప్రజాస్వామ్యబద్ధంగా సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహించినట్లు ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ తెలిపారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో శనివారం రాత్రి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి నెలవల సుబ్రహ్మణ్యంతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు పారదర్శకంగా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించామన్నారు. అంతేకాకుండా నియోజకవర్గంలోని 144 సాగునీటి సంఘాలను ఏకగ్రింగా సొంతం చేసుకున్నామని తెలిపారు. నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ నియోజకవర్గంలో జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికల్లో కూటమి నూరు శాతం విజయం సాధించామంటే చంద్రబాబు నాయుడు పట్ల రైతులకు ఉన్న అభిమానమని తెలిపారు. అనంతరం నూతన అధ్యక్షులు, ఉపాధ్యక్షులకు ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నాగేంద్రరెడ్డి, మురళీరెడ్డి, శ్రీనివాసులునాయుడు, .సంచి కృష్ణయ్య, అరవపెరిమిడి చంద్రారెడ్డి, రఫీ, పాపారెడ్డి రాజగోపాల్‌రెడ్డి, వేణురెడ్డి, పసల గంగాప్రసాద్, నరేంద్రరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, అవధానం సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

స్నేహితులను కలవడానికి వచ్చి..

- ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న లారీ
- ప్రియుడి ఎదుటే ప్రేయసి దుర్మరణం



హేమలత (ఫైల్ ఫొటో)



ఘటనా స్థలంలో విలపిస్తున్న వినయ్

శ్రీకాళహస్తి, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): వారిద్దరూ ప్రేమికులు.. స్నేహితులను కలవడానికి తిరుపతికి వచ్చారు.. తిరుగు ప్రయాణంలో శ్రీకాళహస్తి పట్టణంలోని వీఎంపల్లి వద్ద శనివారం మధ్యాహ్నం చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో ప్రియురాలు మరణించింది. ప్రియుడు ఆవేదనతో కుంగిపోయాడు. బాధితుడి వివరాల మేరకు.. నెల్లూరు జిల్లా సంగం సమీపంలోని కొరిమెర్లకి చెందిన వినయ్(23), కావలి సమీపంలోని జలదంకి గ్రామానికి చెందిన హేమలత(23) డిగ్రీ పూర్తి చేసి, మూడేళ్ల క్రితం నెల్లూరులోని నైపుణ్యాభివృద్ధి శిక్షణ సంస్థలో శిక్షణ పొందారు. శిక్షణానంతరం చెన్నైలోని ఓ ప్రైవేటు టెలికాలింగ్ సంస్థలో ఉద్యోగంలో చేరారు. ఆ సమయంలో వీరి స్నేహం ప్రేమగా మారింది. ఈ క్రమంలో రెండు రోజుల క్రితం ఇద్దరూ కలిసి తిరుపతిలో స్నేహితులను కలిసేందుకు వచ్చారు. వీరితో పాటు నెల్లూరుకు చెందిన విజయ్ కూడా వచ్చాడు. స్నేహితులను కలిసి తిరుమలకు వెళ్లి శనివారం నెల్లూరుకు బయలుదేరారు. రెండు ద్విచక్ర వాహనాలపై వెళుతుండగా శ్రీకాళహస్తి పట్టణం వీఎంపల్లి వద్ద కర్ణాటక నుంచి విజయవాడకు రైలు చక్రాల లోడుతో వెళుతున్న లారీ పక్కన భాగం హేమలత బ్యాగును తగులుకుంది. రోడ్డు పక్కన మట్టిపై ద్విచక్ర వాహనం సహా వినయ్ పడిపోయాడు. హేమలత లారీ కింద పడటంతో నుజ్జునుజ్జు అయ్యింది. ప్రేయసి మరణాన్ని చూసిన వినయ్ కుప్పకూలిపోయాడు. విజయ్ వినయ్‌ను సముదాయించాడు. హృదయ విదారక ఘటన చూసిన వారి గుండెలన్నీ చెమ్మగిల్లాయి. శ్రీకాళహస్తి రెండవ పట్టణ పోలీసులు లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని, హేమలత మృతదేహాన్ని శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రి తరలించారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

స్విమ్స్‌లో 'హెల్ప్‌లెస్ డెస్క్'

తిరుపతి(వైద్యం), డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): స్విమ్స్‌లో వైద్యం కోసం వచ్చే రోగులకు అడుగడునా సిబ్బంది నిర్లక్ష్యం తారసపడుతుంది. వైద్య పరీక్షలు రిపోర్టులు తీసుకోవాలన్నా, తీసుకున్న మందులను ఎలా వాడాలన్నా ఎవరిని అడగాలో తెలియని పరిస్థితి కొనసాగుతోంది. హెల్ప్‌డెస్కులు కాస్త హెల్ప్‌లెస్ డెస్కులుగా మారాయని రోగులు విచారం వ్యక్తం చేస్తున్నారు. ● స్విమ్స్ పాథాలజీ విభాగంలో వైద్య పరీక్షలు చేయించుకున్న రోగుల పరీక్ష ఫలితాలను పక్కనే ఉన్న పోర్టర్ సర్వీస్‌లో అందిస్తారు. అదే చాంబర్‌లో హెల్ప్‌డెస్క్‌ను అధికారులు ఏర్పాటు చేశారు. ఇక్కడ సిబ్బంది సక్రమంగా అందుబాటులో ఉండడం లేదు. రిపోర్టులు ఇవ్వడంలో తీవ్ర జాప్యం చేస్తున్నారు. రోగులు, వారి సహాయ కులు ఇబ్బందులు పడుతున్నారు. ● రోగులకు అవసరమైన మందులను స్విమ్స్‌లోని ఓపీ విభాగంలో ఉన్న భారతీయ జనౌషధి మందుల దుకాణంలో అందిస్తారు. అక్కడ తీసుకున్న మందులను ఎలా వినియోగించాలో రోగులకు వివరించేందుకు పక్కనే ఇద్దరు సిబ్బందితో ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేశారు. అక్కడి సిబ్బంది నిత్యం ఫోన్లలో మునిగి పోతున్నారు. రోగులకు మందులు ఎలా వాడాలో చెప్పేవారు కరువయ్యారు. స్విమ్స్ ఉన్నతాధికారులు పరిశీలించి చర్యలు చేపట్టాలని రోగులు, సహాయకులు కోరుతున్నారు.

విద్యుత్ పొదుపు చేయండి


తిరుపతి(ఆటోనగర్)డిసెంబరు14(ఆంధ్రజ్యోతి): 'విద్యుత్ పొదుపు చేయండి ప్రగతికి దోహద పడండి' అని సదరన్ డిస్కం తిరుపతి సర్కిల్ ఎస్ఈ సురేంద్ర నాయుడు పిలుపు నిచ్చారు. జాతీయ ఇంధనం పొదుపు వారోత్సవాల్లో భాగంగా తిరుపతి ఎస్ఈ కార్యాలయంలో శనివారం సాయంత్రం ఇంధనం పొదుపు చేయాల్సిన అంశాల మీద ముద్రించిన కర పత్రాలను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మార్కెట్‌లో లభిస్తున్న ఫైవ్‌స్టార్ రేటింగ్ వస్తువుల వినియోగం వల్ల విద్యుత్ పొదుపు చేయవచ్చునని పేర్కొ న్నారు. ఇళ్లలో అనవసరమైన సమయాల్లో విద్యుత్ వినియోగించకుండా పొదుపు చేయాలని కోరారు. వారంరోజుల పాటు ఈ వారోత్సవాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్య క్రమంలో ఈఈలు వాసవీలత, బాలాజీ, చంద్రశేఖర్, వాసురెడ్డి, భాస్కర్ నాయుడు, జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ పట్ల అప్రమత్తత అవసరం

తిరుపతి (జీవకోన), డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): క్యాన్సర్ పట్ల అప్రమత్తత అవసరమని టాటా క్యాన్సర్ ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్, క్యాన్సర్ నిపుణులు డాక్టర్ ప్రశాంత్ అన్నారు. శనివారం కరకంబాడి రోడ్డులోని వినాయక సాగర్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ తిరుపతి శ్రీశ్రీనివాస, వినాయకసాగర్ వాకర్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందృంగా డాక్టర్ ప్రశాంత్ మాట్లాడుతూ ధూమపానం, ఊబకాయం గల వారికి క్యాన్సర్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. వాకర్స్ సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ తిరుపతి శ్రీనివాస అధ్యక్షులు ఆర్కాట్ కృష్ణపసాద్, జగన్నాథం, ఆకుల వెంకటరమణ మూర్తి, వినాయకసాగర్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాలాజీ నాయుడు, శివారెడ్డి, కృష్ణంరాజు, రామస్వామి, నరసింహయ్య, శాంతి, కమలమ్మ పాల్గొన్నారు.

మార్మోగిన గోవింద నామస్మరణ

తిరుపతి (విశ్వవిద్యాలయాలు) డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): గోవింద నామ స్మరణతో నగరంలోని ప్రధాన మార్గాలు మార్మోగాయి. స్థానిక భజన మండలి ఆధ్వర్యంలో శనివారం నగర సంకీర్తన కార్యక్రమాన్ని చేపట్టారు. తెల్లవారుజామున 5 గంటల నుంచి 100 మంది కళాకారులు, భక్తులు తిరునామాలు ధరించి, సంప్రదాయ దుస్తులు, మంగళ వాయిద్యాలతో గోవింద నామ సంకీర్తనలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో గుండాల గోపీనాథరెడ్డి, వాసు, వెంకటాద్రి, మునికృష్ణ, సూర్యప్రకాష్, సుబ్రమణ్యంరెడ్డి, విక్రం, గంగయ్య, మురళిరెడ్డి, కల్యాణి, జయమ్మ, పద్మావతి పాల్గొన్నారు.







అందాల మల్లిమడుగు


వానకురిస్తే చాలు తిరుపతి అందాలు ఇనుమడిస్తాయి. పరిసరాల్లో సందర్శకుల సందడి పెరుగుతుంది. రేణిగుంట మండలంలోని మల్లిమడుగు ప్రాజెక్టు నుంచి రాళ్లను ఒరుసుకుంటూ ఉరకలెత్తి దూకుతున్న నీటి ప్రవాహం చూపరులను ఆకట్టుకుంటోంది. ఈ డ్యాం వద్ద ఆహ్లాదకరమైన వాతావరణం ఉండడంతో పిక్నిక్ స్పాట్‌లా మారింది. చేపలు పట్టుకుంటూ, సెల్ఫీలు దిగుతూ జనం సందడి చేస్తున్నారు.

- రేణిగుంట, ఆంధ్రజ్యోతి









నీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవం






నారాయణపురం,వెంకటాపురం, ఓళ్ళూరు చెరవు, తులసికృష్ణాపురం సాగు నీటి సంఘం అధ్యక్షులకు నియామకపత్రాలు అందిస్తున్న అధికారులు

● గెలిచిన కూటమి అభ్యర్థులు

శ్రీకాళహస్తి, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండలాల్లో శనివారం నీటిసంఘాల ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. శ్రీకాళహస్తి మండలంలో మొత్తం 54 చోట్ల ఎన్నికలు నిర్వహించారు. ఇందులో భాగంగా 53చోట్ల ఎన్నిక ఏకగ్రీవంగా ముగిసింది. మంగళపురి పంచాయతీలో మాత్రం ముగ్గురు టీసీ సభ్యులకు భూమి శిస్తు చెల్లింపు రసీదులు లేకపోవడంతో ఎన్నిక ఆగింది. ఇందులో భాగంగా మండలంలోని నారాయణపురం నీటిసంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన మునిరెడ్డికి అధికారులు నియామకపత్రం అందజేశారు. ఇక తొట్టంబేడు మండలంలో 28 చోట్ల ఎన్నిక జరిగింది. మొత్తం అన్నిచోట్ల ఏకగ్రీవమైంది.

రేణిగుంట: మండలంలో నిర్వహించిన సాగు నీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. ఈ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు గెలుపొందించినట్లు అధికారులు ప్రకటించారు. అత్తూరు, గాజుల మండ్యం, ఎల్లమండ్యం, గురవరాజుపల్లి, కరకం బాడి, పాత రేణిగుంటకు సంబంధించి శనివారం నీటి సంఘాల ఎన్నికలు జరిగాయి. ఎంపీడీవో చిరంజీవి, తహసీల్దారు సురేష్‌బాబు, ఇరిగేషన్ ఏఈ హరికృష్ణ ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు. ఈ ఎన్నికలను వైసీపీ బహిష్కరించడంతో పోటీ నామినేషన్లు దాఖలు కాలేదు. వెంకటాపురం నుంచి చంద్రయాదవ్, కరకంబాడి నుంచి ధనంజయులు, అత్తూరు నుంచి ఓబుల్ రెడ్డి, గాజులమండ్యం నుంచి సుబ్రమణ్యం రెడ్డి, ఎల్లమండ్యం నుంచి చంద్రశేఖర్, గురవరాజుపల్లి నుంచి నిరంజన్‌కుమార్, పాత రేణిగుంట నుంచి చలపతియాదవ్ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. వీరికి అధికారులు డిక్లరేషన్ పత్రాలను అందించారు. అలాగే సభ్యులకు కూడా ఆ పత్రాలు సమర్పించారు.

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలో శనివారం 8 సాగు నీటి సంఘాలు ఏకగ్రీవం కాగ, మూడు సంఘాల ఎన్నికలను అధికారులు వాయిదా వేశారు. నెలవాయి, కల్లివెట్టు, పార్లపల్లి, కాటూరు, కన మనంబేడు, కొత్తపాళెం, కారణి, కంచన పుత్తూరు, అలత్తూరు ఏకగ్రీవమయ్యాయి. పల్లమాల సంఘానికి టీడీపీ, వైసీపీ మధ్య తీవ్ర పోటీ నెలకొంది. నీర్పాకోట టీసీ పరిధిలో సత్య నారాయణ వేసిన నామినేసన్‌ను ప్రత్యర్థి అభ్యర్థి దారులు చించివేయడంతో వాయిదా వేశారు. కరకంబట్టులో రెండు వర్గాలకు చెందిన మునెయ్య, చంద్రయ్యకు మద్దతుగా 12 మంది సభ్యులతో నామినేషన్ వేయాలని ప్రయత్నాలు చేస్తున్న సందర్భంలో ఎన్నికల అధికారులు రాజీ చేసుకుని ఆరుగురు రావాలని తెలిపారు. వారు ఒప్పుకోకపోవడంతో నామినేషన్ వేసే సమయం మించిపోవడంతో ఎన్నికను వాయిదా వేశారు. జంబుగోళం సాగు నీటి సంఘం ఆరు టీసీలు ఉండగా మూడు టీసీలకు మాత్రమే నామినేషన్లు వేయడంతో ఈ టీసీ ఎన్నికను వాయిదా వేశారు. సీఐ తిమ్మయ్య, ఎస్ఐ విశ్వనాథ నాయుడు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు.

కేవీబీపురం: మండలంలో శనివారం ప్రకటించిన సాగు నీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మొత్తం 26 చెరువుల ఆయకట్టు అధ్యక్షులను కూటమి ప్రభుత్వం ఏకగ్రీవంగా కైవసం చేసుకుంది. అయితే తిమ్మసముద్రం, బ్రాహ్మణపల్లి, కేవీబీపురం, ఓళ్ళూరు గ్రామాల్లో కొద్దిసేపు సమస్య తలెత్తింది. ఒకేపార్టీలో ఉన్న ఇద్దరు సభ్యులు కొద్దిసేపు ఏకగ్రీవానికి అంగీకరించకపోవడంతో నాయకులు, అధికారులు నచ్చచెప్పి సమస్యను పరిష్కరించారు. ఓళ్లూరు గ్రామానికి చెందిన రాయలచెరువు ఎన్నిక కూడా కొద్ది సేపు ఉద్రిక్త నెలకొంది. డీఎస్పీ రవికుమార్, ఆర్డీవో భానుప్రకాష్‌రెడ్డి, సీఐ రవీంద్ర, నాయకులు తదితరులు నచ్చ చెప్పి 8గంటల ప్రాంతంలో పోటీలో ఉన్న బాబుశెట్టి, చలపతి రాజు చెరి రెండు సంవత్సరాలు పాలన సాగించే విధంగా ఒప్పందం చేశారు. మొదటి రెండు సంవత్సరాలు బాబుశెట్టి అధ్యక్షుడిగా ఆర్డీవో పత్రాలు అందజేశారు. రామాంజులనాయుడు, గోపినాథరెడ్డి, మునస్వామియాదవ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పిచ్చాటూరు: మండలంలో మధ్య తరహా ప్రాజెక్టుకు చెందిన రెండు నీటి సంఘాలు, చిన్న నీటి పారుదలకు చెందిన 9 నీటి సంఘాలు ఏకగ్రీవమయ్యాయి. అరణియార్‌కు చెందిన పిచ్చాటూరు సాగు నీటి సంఘం శాఖ అధ్యక్షు డిగా రవి, వేలూరు నీటి సంఘ అధ్యక్షుడిగా బాలాజీ నాయుడు, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చిన్న నీటి పారుదల శాఖ నీటి సంఘ అధ్యక్షుడిగా తులసికృష్ణాపురం నీటి సంఘ అధ్యక్షుడుగా ఏ.సీతాలయ్య, అడవి శంకరాపురం నీటి సంఘ అధ్యక్షుడిగా దొమ్మరాజు పద్దురాజు, తదితరులు ఏకగ్రీవమయ్యారు. నూతన కార్యవర్గ సభ్యులను సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం, ఏఎంసీ మాజీ చైర్మన్ ఇళంగోవన్‌రెడ్డి సన్మానించారు. టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు సతీష్‌నాయుడు, టీడీపీ మండల అధ్యక్షుడు తిరుమలరెడ్డి పాల్గొన్నారు.

నారాయణవనం: మండలంలో మొత్తం ఆరు సాగు నీటి సంఘాలు ఉండగా, అందులో 5 సంఘాలు టీడీపీ మద్దతుదారులు ఏకగ్రీవం కాగా, 1 వైసీపీ గెలుపొందారు. పాలమంగళం ఉత్తరంలో 220 మంది ఓటర్లుండగా, అందులో 200 వైసీపీకి, 20 ఓట్లు టీడీపీకి వేశారు. దీంతో అధ్యక్షుడిగా ప్రకాష్, ఉపాధ్యక్షుడిగా సుబ్రమణ్యం నాయుడు ఎన్నికయ్యారు.

ఏర్పేడు: మండలంలోని 40 పంచాయతీలో 35 నీటి సంఘాలకు జరిగిన ఎన్నికల్లో 34 ఏకగ్రీవమయ్యాయి. మన్నసముద్రం నీటిసంఘం ఎన్నిక వాయిదా పడింది. ఏర్పేడు నీటిసంఘం అధ్యక్షుడిగా బొడుగు గురవయ్యాయాదవ్‌ను ఎన్నుకున్నారు. అదే విధంగా బండారుపల్లికి కృష్ణవేణమ్మ, ఇసుకతాగేలి కి మునిరామిరెడ్డి, చిందేపల్లికి పార్థసారథిరెడ్డి, దుర్గిపేరికి మునిమానందరెడ్డి, జంగాలపల్లికి నైనారు బాలాజీ తదితరులు ఎన్నికయ్యారు.

వరదయ్యపాళెం: మండలంలో 31 సాగునీటి సంఘాలు ఏకగ్రీవమయ్యాయి. వారికి ఎన్నికల అధికారులు నియామక పత్రాలను అందజేశారు. వీరిని కూటమి నాయకులు అభినందించారు.

సత్యవేడు: మండలంలో ఇరిగేషన్ ఏఈ ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో 13 సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించారు. కూటమి నేతలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇందులో టీడీపీ నుంచి 11 మంది, బీజేపీ, జనసేనల నుంచి ఒక్కొక్కరు ఎన్నికయ్యారు. కాగా మదనంబేడులో టీడీపీ, బీజేపీ అభ్యర్థుల నుండి తీవ్ర పోటీ నెలకొంది. చివరకు నాయకుల జోక్యంతో బీజేపీ అభ్యర్థి గోవింద రాజులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ రామసామి ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

నాగలాపురం: మండలంలోని భూపతీశ్వరకోన చెరువు, బీరకుప్పం చెరువులకు జరిగిన సాగునీటి సంఘం ఎన్నికలకు సంబంధించి బీరకుప్పం, టీపీకోట గ్రామాల రైతుల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. రెండు చెరువుల ఆయకట్టు కింద రెండు గ్రామాలకు చెందిన రైతులు ఉండడంతో ఎవరికి వారు చైర్మన్ పదవులు తమకే కావాలని పట్టుబట్టారు. దీంతో ఇక్కడ పోటీ ఆసక్తికరంగా మారింది. ఈ క్రమంలో ఎన్నికలు నిర్వహించిన బీరకుప్పం పాఠశాల వద్ద ఇరు గ్రామాలకు చెందిన రైతుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. చివరకు నాయకుల జోక్యంతో పదవుల పంపకంలో రాజీ కుదర్చడంతో వివాదం సద్దుమణిగింది. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రం వద్ద ఎస్ఐ సునీల్ ఆధ్వర్యంలో పోలీసుబందోబస్తు నిర్వహించారు.




వీఆర్‌కండ్రిగ, ఏర్పేడు నీటి సంఘం అధ్యక్షులకు నియామకపత్రాలు అందిస్తున్న అధికారులు

వేడుకగా సురాపాల ఉత్సవం




తిరుచ్చి వాహనంపై ఊరేగుతున్న కల్యాణ వెంకన్న - అగ్నికి ఆహుతవుతున్న తాళ వృక్షం

నారాయణవనం, డిసెంబర్ 14(ఆంధ్రజ్యోతి): తమిళ కార్తీక పున్నమి సందదర్భంగా పద్మావతి సమేత కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం సాయంత్రం సురాపాల ఉత్సవాన్ని ఆగమోక్తంగా నిర్వహించారు. శనివారం ఉదయం సుప్రభాత సేవతో ఆలయాన్ని తెరచి నిత్యపూజా కైంకర్యాలు నిర్వహించారు. సురాపాల ఉత్సవం సందర్భంగా సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేతే కల్యాణ వెంకన్న తిరుచ్చి వాహనంపై అధిరోహించి మాడవీధుల్లో విహరిస్తూ అంజనేయ స్వామి ఆలయం వద్దకు చేరుకున్నారు. అప్పటికే భక్తులు తాటాకు మట్టలతో సిద్ధం చేసిన తాల వృక్షానికి సంప్రోక్షణ చేసి పూజలు నిర్వహించారు. హారుతులు ఇచ్చి తాల వృక్షాన్ని అగ్నికి ఆహుతి చేశారు. అనంతరం ఆలయానికి చేరుకున్న ఉత్సవమూర్తులకు ఆస్థానం నిర్వహించారు. ఈ కార్యక్రమాలను స్థానిక ఆలయాల సూపరింటెండెంట్ ధర్మయ్య, ఆలయ అధికారి నాగరాజు, ఆర్జితం అధికారి భరత్, ఆలయ భద్రతా జమేదార్ మల్లికార్జున తదితరులు పర్యవేక్షించారు.

సురుటుపల్లెలో వైభవంగా జ్వాలా తోరణం



నాగలాపురం, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): మండలంలోని సురుటుపల్లె పళ్లికొండేశ్వరా లయంలో శనివారం కార్తీక పౌర్ణమి సందర్భంగా కార్తీక దీపోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయంత్రం 5 గంటలకు ఆలయంలోని మూల స్థాన మూర్తులైన సర్వ మంగళాదేవి సమేత వాల్మీకేశ్వరస్వామి వార్లకు పంచామృతాలతో అభిషేకాది కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం ఆలయ ఆవరణలో నేతి దీపాలు వెలిగించారు. అదేవిధంగా ఆలయ ఆవరణలోని ప్రదోష మండపం వద్ద శివలింగా కారంలో పుష్పాలతో అలంకరించి దీపాలంకరణ చేశారు. తదనంతరం ఆలయ రాజగోపురం ముందు స్వామి, అమ్మవార్లను దివ్యాంగ సుందరంగా ముస్తాబు చేసి వృషభ వాహనంపై అధిష్టింపజేసి మహా హారతి చేపట్టారు. స్వామి, అమ్మవార్ల ఎదుట వైభవంగా జ్వాలా తోరణం నిర్వహించారు. పూజా కార్యక్రమాలను ఆలయ ఈవో లత ఆధ్వర్యంలో సిబ్బంది పర్యవేక్షించారు.

శనీశ్వరస్వామికి తైలాభిషేకం



శ్రీకాళహస్తి, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): శ్రీకాళహస్తీశ్వరాలయంలో కొలువై ఉన్న శనీశ్వరస్వామికి శనివారం తైలాభిషేకాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. జ్ఞానప్రసూనాంబిక సమేత ముక్కంటీశుడి అభిషేకం అనంతరం శనీశ్వరస్వామి సన్నిధిలో కలశ ప్రతిష్ఠ చేసి మొదట గణపతి, కలశ పూజలను చేశారు. అనంతరం స్వామివారికి నువ్వులనూనె, పాలు, పెరుగు, చందనం, నారికేళ జలం, కలశ జలాలతో అభిషేకించారు. అనంతరం సుందరంగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు.

భక్తిశ్రద్ధలతో గిరిప్రదక్షిణ



అంజూరు వారి మండపంలో దీపారాధన చేస్తున్న భక్తులు

శ్రీకాళహస్తి, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): భక్తులు భక్తిశ్రద్ధలతో గిరిప్రదక్షిణ చేశారు. కనుమ కార్తీక పౌర్ణిమను పురస్కరించుకుని శ్రీకాళహస్తి క్షేత్రంలో పలువురు భక్తులు శనివారం కైలాసగిరి ప్రదక్షిణ చేశారు. ముక్కంటి ఆలయ భిక్షాల గాలిగోపురం వద్ద నుంచి బయలుదేరి 20 కిలోమీటర్ల మేర ప్రదక్షిణ చేసి తిరిగి ఆలయానికి చేరుకున్నారు. గిరిప్రదక్షిణ మధ్యలో కైలాస రిజర్వాయర్ వద్ద ఉన్న అంజూరు మండపంలో భక్తులు విశేష పూజలు చేశారు. దీపారాధన సమర్పించారు. అనంతరం శివలింగానికి స్వయంగా అభిషేకాలు చేశారు.

సీఎంకు ముక్కంటి ప్రసాదాలు



శ్రీకాళహస్తి, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబను శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీనాయుడు శనివారం మర్యాద పూర్వకంగా ఆయన కార్యాలయంలో కలి శారు. ఆయనకు ముక్కంటి ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తీశ్వరాలయ పాలక మండలిపై సీఎంతో చర్చించారు. అనంతరం విద్యాశాఖ మంత్రి లోకేశ్‌ను కూడా కలిశారు. సత్రవాడ ప్రవీణ్, గోగినేని భాస్కర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షల శిబిరం

శ్రీకాళహస్తి, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): తొట్టంబేడు మండలం కొత్త కన్నలి గ్రామంలో రాస్ ఆధ్వర్యంలో ప్రసూతి ఆస్పత్రి, శ్రీ వేంకటేశ్వర వైద్య కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో క్యాన్సర్ స్క్రీనింగ్ ఉచిత పరీక్షలు, అవగాహన సదస్సు నిర్వహించారు. రాస్ సంఘాల మహిళలకు రక్తపోటు, మధుమేహం, నోటి, రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ వంటి పరీక్షలను నిర్వహించారు. మహిళల్లో క్యాన్సర్లు రావడానికి కారణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను డాక్టర్ సునీత వివరించారు. పొదుపు సంఘాల సంచాలకుడు నాగరాజు, వైద్యులు లావణ్య, అఖిల, పూజ, దివశ్రీ, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికడదాం

శ్రీకాళహస్తి, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): బాల్య వివాహాలను అరికట్టి బాలికలకు బాసటగా నిలుద్దామని శ్రీకాళహస్తి న్యాయస్థాన 12వ జిల్లా అదనపు న్యాయమూర్తి శ్రీనివాస్ నాయక్ అన్నారు. శనివారం కోర్టు ఆవరణలో బాల్య వివాహాల నిర్మూలనపై పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం న్యాయమూర్తి మాట్లాడుతూ... 2004 నుంచి ఎన్నో పోరాటాలను చేస్తూ బాల్యవివాహాలను అరికడుతూ బాలికల భవిష్యత్తుకే బాసటగా నిలుస్తున్న బాల్య వివాహ వ్యతిరేక పోరాట సమితి కృషిని అభినందించారు. ఇలా ప్రతి ఒక్కరూ కృషి చేస్తే మహిళలు ఎక్కువశాతం విద్యావేత్తలయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చందమామల కోటయ్య, పులిశ్రీకాంత్, మల్లికార్జున్, సుబ్రహ్మణ్యం, వేణు, చెంచురామిరెడ్డి, ఈశ్వరయ్య, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్‌రోలర్‌ను ఢీకొని యువకుడి మృతి



బషీర్(ఫైల్ ఫొటో)

శ్రీకాళహస్తి, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): రోడ్ రోలర్‌ను ఢీకొన్న ద్విచక్రవాహనదారుడు మృతి చెందాడు. ఈ ఘటన తొట్టంబేడు మండలం నెలబల్లి సమీపంలోని నాయుడుపేట - పూతలపట్టు జాతీయ రహదారిపై శనివారం ఉదయం జరిగింది. శ్రీకాళహస్తికి చెందిన బషీర్(25) కుటుంబం 20 ఏళ్ల క్రితం తిరుపతి సమీపంలోని ఓటేరులో స్థిరపడింది. బషీర్ డ్రైవర్. 8 నెలల క్రితం వివాహం జరిగింది. సొంత పనుల నిమిత్తం బషీర్ ద్విచక్ర వాహనంపై శనివారం తిరుపతి నుంచి నాయుడుపేటకు బయలుదేరాడు. ఈ క్రమంలో నెలబల్లి వద్ద రోడ్‌రోలర్‌ను ఢీకొని ఈ ఘటనా స్థలంలోనే దుర్మరణం చెందాడు. సమాచారం అందుకున్న తొట్టంబేడు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతుడిని బషీర్‌గా గుర్తించి కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఈశ్వరయ్య తెలిపారు.

ఓట్ల గల్లంతుపై రైతుల నిరసన



బీరకుప్పం పోలింగ్ కేంద్రం వద్ద రైతుల వాగ్వాదం

నాగలాపురం, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): సాగునీటి సంఘాల ఎన్నికల ఓటర్ల జాబితాలో తమ ఆయకట్టుకు సంబంధించిన రైతుల పేర్లు ఓటర్ల జాబితాలో అధికారులు ఉద్దేశపూర్వకంగా తొలగించారని తహసీల్దార్ కార్యాలయం వద్ద మండలంలోని ఎస్ఎస్‌పురానికి చెందిన రైతులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ ఎస్ఎస్‌పురం రెవెన్యూ పరిధిలోని ఫిరంగిపురం చెరువు, నక్కల చెరువు ఆయకట్టుకు చెందిన టీసీ 2, టీసీ 3 జాబితాలోని సుమారు 150 మంది రైతుల పేర్లను తొలగించి ఏకపక్షంగా ఎన్నికలు నిర్వహించారన్నారు. దీనిపై న్యాయ పోరాటానికి దిగుతామన్నారు. ఈ మేరకు తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు.

సిమెంటు రోడ్డును అడ్డంగా తవ్వేశారు!



రోడ్డు తవ్వుతున్న గ్రామస్తులు

ఏర్పేడు, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): మండలంలోని మునగలపాళెం పంచాయతీ కుమ్మరిమిట్ట కండ్రిగ వద్ద వైసీపీ నాయకులు సిమెంటు రోడ్డును అడ్డంగా తవ్వి కాలువ ఏర్పాటు చేసుకున్నారు. అడిగిన వారిపై తిరగబడినట్టు టీడీపీ నాయకుడు కుమార్ చెప్పారు. గ్రామానికి చెందిన సురేష్, నవీన్ ఆధ్వర్యంలో రోడ్డు తవ్వినట్టు ఆయన పేర్కొన్నారు. ఈ విషయాన్ని సర్పంచు, కార్యదర్శి, మండల ఏఈకి, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే కార్యాలయానికి సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. సచివాలయ అసిస్టెంట్ ఇంజనీర్ పరిశీలించి వెళ్లారు.

ఎరువులు, పురుగుమందుల దుకాణాల్లో తనిఖీలు

ఏర్పేడు, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): మండలంలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంటు అధికారులు పలు పురుగుమందులు, ఎరువుల దుకాణాల్లో తనిఖీలు చేపట్టారు. దాడులు చేపట్టారు. రెండు దుకాణాల యజమానులు స్టాఫ్ సేల్స్ చేసినట్లు నిర్ధారించారు. అకౌంట్ స్టాక్ స్టాఫ్ సేల్స్‌కు జరిగితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తనిఖీల్లో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు చంద్రశేఖర్, ధనంజయ తెలిపారు.

గుళికలు తిని చిరు వ్యాపారి ఆత్మహత్య

రేణిగుంట, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి) : గుళికలు మందు తిని చిరు వ్యాపారి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం మర్రిగుంట గ్రామంలో చోటుచేసుకుంది. ఈ గ్రామంలో చిల్లర దుకాణం నడుపుతూ జీవనం సాగిస్తున్న గంగాధరం(39)కు కుటుంబంలో వివాదాలు న్నాయి. గంగాధరం మద్యానికి బానిసయ్యాడు. దీంతో భార్యాభర్తల నడుమ తరచూ గొడవలు జరిగేవి. ఈ నేపథ్యంలో శుక్రవారం రాత్రి మరోసారి భార్యాభర్తల నడుమ చోటుచేసుకున్న వివాదంతో గంగాధరం గుళికల మందులు తిన్నాడు. గమనించిన కుటుంబీకులు చికిత్స నిమిత్తం ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం తెల్లవారు జామున అతను మృతి చెందాడు. ఆ మేరకు గాజులమండ్యం పోలీసులు కేసు నమోదు చేశారు.

గుర్తు తెలియని వృద్ధుడి మృతి

శ్రీకాళహస్తి, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): శ్రీకాళహస్తీశ్వరాలయం సమీపంలో రాఘవేంద్రస్వామిమఠం వద్ద శనివారం గుర్తుతెలియని వృద్ధుడు మృతిచెందాడు. స్థానికులు గుర్తించి శ్రీకాళహస్తి 1టౌన్ పోలీసులు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని మార్చూరీకి తరలించారు.

లోక్ అదాలత్ తీర్పు అంతిమం



శ్రీకాళహస్తిలో జరిగిన లోక్ అదాలత్

శ్రీకాళహస్తి, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): లోక్ అదాలత్ తీర్పు అంతిమంగా పరిగణింపబడుతుందని 12వ జిల్లా అదనపు న్యాయమూర్తి శ్రీనివాస్‌నాయక్ అన్నారు. పట్టణంలోని న్యాయస్థాన భవనంలో శనివారం జాతీయ లోక్ అదాలత్ జరిగింది. శ్రీకాళహస్తి సీనియర్ సివిల్ జడ్జి బేబీరాణి మాట్లాడుతూ... ఎలాంటి ఫీజుల భారం లేకుండా లోక్ అదాలత్ ద్వారా రాజీ మార్గంలో సత్వర పరిష్కారం పొందవచ్చని చెప్పారు. మొత్తం 337 కేసులకు గాను రూ.82,63,234నగదు సమస్యను పరిష్కరించారు. ఇందులో ఐపీసీ కేసులు - 34, ఎస్ఐ యాక్ట్ - 3, ఎక్సైజ్ - 32, ఎంసీ - 1, అడ్మినల్ - 4, సివిల్ - 7, ఈపీ - 4, పీఎల్‌సీ - 15, సెకండ్ క్లాస్ (పెట్టీ) - 211 కేసులు ఉన్నట్లు వివరించారు. ఈ కేసులకు సంబంధించి మొత్తం రూ. 41,76,726 రికవరీ జరి గినట్లు తెలిపారు. కార్యక్రమంలో బ్యాంకు, పోలీసు అధికారులు, బార్ అసోసియేషన్ నాయకులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

సత్యవేడులో 311 కేసుల పరిష్కారం

సత్యవేడు: సత్యవేడు జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో శనివారం నిర్వహించిన లోక్ అదాలత్‌లో 311 కేసులు పరిష్కరించినట్లు న్యాయమూర్తి వి.గోపాలకృష్ణ తెలిపారు.